మా అక్షరాలు - నిజాల నిప్పుకణికలు

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 5 పేజీలు - 8
సంచిక : 62 వెల - రూ 5:00

Email: prajamantalu@gmail.com www.prajamantalu.com ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnaga
Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yada






# తడిచిన ధాన్యం కొంటాం..

- కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లదే..!
- వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్
- మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ
- స్కూళ్ల ఆధునీకరణకు 600 కోట్లు కేటాయింపు
- మంత్రి శ్రీధర్ బాబు అధ్యక్షతన కమిటీ ఏర్పాటు
- జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియాకు ఆహ్వానం
- కేబినేట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**● ప్రతీ గింజా ప్రభుత్వమే కొంటుంది ● తెలంగాణ రైతుతకు రేవంత్ సర్కారు భరోసా**



హైదరాబాద్, (ప్రజా మంటలు):
'గత పదేళ్లలో బీఆర్ఎస్ సర్కార్ ఎప్పుడూ ధాన్యాన్ని ఇలా సేకరించలేదు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ధాన్యం వేగంగా సేకరించడంతో పాటు 3 రోజుల్లోపే నగదు జమ చేశామని' మంత్రి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మూడు గంటలకు పైగా కొనసాగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. జూన్ 2న రాష్ట్ర అవతరణ వేడుకల్ని ఘనంగా నిర్వహించాలని, ఈ వేడుకలకు ఏఐసీసీ అగ్రనాయకురాలు సోనియా గాంధీని ఆహ్వానించాలని కేబినెట్ నిర్ణయించింది. ధాన్యం కొనుగోళ్లపై పూర్తి బాధ్యత కలెక్టర్లకే అప్పగించారు. రైతులకు నష్టం జరగకుండా చివరి గింజ వరకూ కొనాలని సీఎం ఆదేశించారు. కేబినెట్ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, శ్రీధర్‌బాబు మీడియాకు వెల్లడించారు.అకాల వర్షాలతో ప్రభుత్వం చర్యలు తీసుకున్నా ధాన్యం తడిచిపోయింది. తడిచిన ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని కేబినెట్ భేటీలో నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ధాన్యం తడిచిన రైతులు ఆందోళన చెందవద్దని, కనీస మద్ధతు ధరకే కొంటామని భరోసా ఇచ్చారు. ఎలక్షన్ కోడ్ ఉండటంతో ఎన్నికల సంఘం అనుమతితో తెలంగాణ మంత్రివర్గం సోమవారం సమావేశమైంది. రాష్ట్ర రైతులకు సీజన్ ప్రారంభం కాబోతోంది, పండించిన ధాన్యం సమస్య ఉంది, స్కూల్స్ ప్రారంభం కానున్నాయి, కాళేశ్వరం ప్రాజెక్టుపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఓ నివేదిక ఇచ్చింది. దానిపై చర్చించేందుకు కేబినెట్ భేటీ అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం, హాస్టల్స్, రేషన్ బియ్యం, ఇతర పథకాలు 36 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అవసరం. ఎన్నికల సమయంలో సన్న బియ్యం ఇస్తామని చెప్పినట్లు చేస్తామన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు వచ్చే సీజన్ నుంచి రూ.500 పంట బోనస్ ఇస్తామని ప్రకటించారు. విత్తనాలు, ఎరువులు, రైతులకు సంబంధించి ఇతరత్రా అంశాలపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపుతాం. అధికారిక కంపెనీల ద్వారా విత్తనాలు కొనుగోలు చేయాలని, రిసీప్ట్ ను పంట వచ్చే వరకు భద్రపరుచుకోవాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సూచించారు. జూన్ 12న స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. సుమారు రూ.600 కోట్లు వెచ్చించి మిగతా 2లో..

## భారత విద్యార్థులు ఎలా ఉన్నారు?

**కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా**

హైదరాబాద్, (ప్రజా మంటలు):
కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్‌లోని భారత రాయబారితో మాట్లాడారు. అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని.. అంతా క్షేమంగానే ఉన్నారని రాయబారి తెలిపారు. సోషల్ మీడియా పోస్టుల్లో నిజం లేదని స్పష్టంచేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో మిగతా 2లో..

# ఘోర విషాదం

- హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు రైసీ దుర్మరణం
- విదేశాంగమంత్రి కూడా మృతి
- అజర్‌బైజాన్‌లో ప్రతికూల వాతావారణంతో కూలిన ఛాపర్
- ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి
- ఇరాన్ ప్రజలకు సానుభూతి
- నేడు సంతాప దినం ప్రకటించిన భారత్
- ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్బర్

టెహ్రాన్ (ప్రజా మంటలు):
హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ దుర్మరణం చెందారు. ఈ విషయాన్ని స్థానిక మీడియా ధృవీకరించింది. అధ్యక్షుడితో పాటు ఆ దేశ విదేశాంగ మంత్రి కూడా ఈ ఘటనలో చనిపోయారు. ఓ ఆనకట్ట ప్రారంభానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో.. ప్రతికూల వాతావరణం కారణంగా హెలికాప్టర్ అదుపు తప్పి, తూర్పు అజర్‌బైజాన్ సరిహద్దుల్లోని జోల్ఫా ప్రాంతంలో కుప్ప కూలింది. ఈ ప్రమాదంలో హెలికాప్టర్ మొత్తం కాలిపోవడంతో.. అందులో ఉన్న వ్యక్తులందరూ ప్రాణాలు విడిచారు. ప్రస్తుతం అక్కడ ఇతర సహాయక చర్యలు కొన సాగుతున్నాయి. ఆదివారం ఉదయం అజర్‌బైజాన్ సమీపంలో ఇరుదేశాలు సంయుక్తంగా నిర్మించిన ఓ ఆనకట్ట ప్రారంభోత్సవానికి ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ వెళ్లారు. ఆ కార్యక్రమం ముగించుకొని అధ్యక్షుడు హెలికాప్టర్‌లో తబ్రిజ్ నగరానికి తిరుగు పయనమయ్యారు. అయితే.. భారీ పొగమంచు మధ్య పర్వతప్రాంతాలను దాటుతున్న సమయంలో హెలికాప్టర్ అదుపు తప్పి, జోల్ఫా ప్రాంతంలో నేలను బలంగా తాకింది. దీంతో.. హెలికాప్టర్‌లో మంటలు చెలరేగి, పూర్తిగా దగ్ధమైంది. హెలికాప్టర్ గల్లంతైన విషయం తెలియగానే.. అధికారులు అప్రమత్తమై దాని ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ నిర్వహిం చారు. ప్రతికూల వాతావరణ నేపథ్యంలో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడింది. మానవ రహిత విమానాల ద్వారా ప్రమాద స్థలాన్ని గుర్తించి సోమవారం ఉదయం రెస్క్యూ బందాలు అక్కడికి చేరుకున్నాయి. ఇబ్రహీం రైసీ మృతితో ఇరాన్‌లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ఇరాన్ సుప్రీం అయతుల్లా ఖమేనీకి ఇబ్రహీం రైసీ అత్యంత సన్నిహితుడు. 2021 అధ్యక్ష ఎన్నికల్లో ఆయన గెలుపొందారు. అయితే.. తన ప్రత్యర్థుల్ని పక్కకు తప్పించి, ఆయన తక్కువ ఓటింగ్‌తో ఈ ఎన్నికల్లో గెలుపొందడం.. అప్పట్లో తీవ్ర వివాదాస్పదమైంది. ఖమేనీకి వారసుడిగా గుర్తింపు పొందిన ఇబ్రహీం.. 1988లో ఖైదీలను సామూహికంగా ఉరితీసినందుకు ఆంక్షల్ని ఎదుర్కొంటున్నారు. తాను అధ్యక్షుడిగా అధికారం చేపట్టినప్పటి నుంచి ఇరాన్‌లో ఇస్లామిక్ చట్టాలను కఠినతరం చేయాలని ఆదేశించారు. తన హయాంలో ప్రభుత్వ వ్యతిరేక నిరసనల్ని ఉక్కుపాదంతో అణచివేశారు. ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారుస్తానని పదేపదే చెప్పేవారు. హెలికాప్టర్ ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో ట్వీట్ చేశారు. 'ఇబ్రహీం రైసీ మృతి విచారకరం. మిగతా 2లో..

# డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ సరళతరం

- ప్రైవేట్ సంస్థలు జారచేసేలా నిబంధనలు సడలింపు
- జూన్ 1నుంచి అమల్లోకి రానున్న కొత్త విధానం




న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
వాహనాన్ని నడిపేందుకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి. ఈ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాలంటే పెద్ద పక్రియ ఉంటుంది. ఆర్టీఓ కార్యాలయం చుట్టూ తిరగాలి. ముందుగా స్లాట్ బుకింగ్, డ్రైవింగ్ టెస్ట్, బయో మెట్రిక్ తదితర అంశాల కోసం ఆర్టీఓ ఆఫీసు చుట్టూ నాలుగైదుసార్లు తిరిగితే గానీ డ్రైవింగ్ లైసెన్స్ అందుకోలేరు. ఈ సమస్యలకు చెక్ పెడుతూ కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. జూన్ ఒకటో తేదీ నుంచి కొత్త రూల్స్ అమల్లోకి వస్తున్నాయి. దీని ప్రకారం ఆర్టీఓ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణ చేయనక్కర్లేదు. స్లాట్ బుకింగ్.. డ్రైవింగ్ టెస్ట్ అవసరం లేదు. ఎటువంటి టెస్టుల్లేకుండానే తేలిగ్గానే డ్రైవింగ్ లైసెన్స్ పొందొచ్చు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని రోడ్డు రవాణా సంస్థ జారీ చేసిన నిబంధనల ప్రకారం ఇక నుంచి ప్రైవేట్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లే డ్రైవింగ్ టెస్టులు నిర్వహించి సర్టిఫికెట్లు జారీ చేస్తాయి. డ్రైవింగ్‌లో శిక్షణ పూర్తి చేశాక.. టెస్ట్ చేసి మరీ ప్రైవేట్ డ్రైవింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు డ్రైవింగ్ సర్టిఫికెట్ జారీ చేస్తాయి. ఈ సర్టిఫికెట్ ఆధారంగా డ్రైవింగ్ లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకుంటే తేలిగ్గానే పొందొచ్చు.అన్ని రకాల డ్రైవింగ్ సంస్థలకు కేంద్ర రోడ్డు రవాణా సంస్థ ఈ తరహా అనుమతులు ఇవ్వదు. మిగతా 2లో..



## కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**- జూన్ 3 వరకు కొనసాగింపు**

న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై మిగతా 2లో..


# బెంగళూరులో రేవ్ పార్టీ

- మాదక ద్రవ్యాలు వినియోగించినట్లు గుర్తింపు
- పార్టీలో పాల్గొన్న ప్రముఖులు, టీవి,సినీ నటులు
- వందమందికి పైగా అరెస్ట్..పలు ఖరీదైన కార్లు స్వాధీనం
- మంత్రి కాకాణి గోవర్ధన్ స్టిక్కర్ లభ్యం
- రేవ్ పార్టీలో పాల్గొనలేదని నటి హేమ వివరణ



బెంగళూరు (ప్రజా మంటలు):
బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టు బడ్డారు. ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ మిగతా 2లో..

## ప్రజా నాడి




# బెంగాల్ అత్యధిక పోలింగ్

- 49 లోక్‌సభ స్థానాలకు ముగిసిన ఐదోవిడత పోలింగ్
- ఓటేసిన పలువురు ప్రముఖులు



న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
లోక్ సభ ఐదో విడత పోలింగ్ ముగిసింది. 6 రాష్ట్రాల్లో 2 కేంద్ర పాలిత ప్రాంతాల్లో 49 లోక్ సభ స్థానాలకు పోలింగ్ ముగిసింది. ఇప్పటి వరకు 5 విడతల్లో 430 లోక్ సభ స్థానాలకు పోలింగ్ పూర్తయింది. మే 25న ఆరో విడత, జూన్ 1న ఏడో విడత పోలింగ్ జరగనుంది. జూన్ 4న కౌంటింగ్ జరగనుంది. ముంబైలో పలువురు ప్రముఖులు, సినీ సెలబ్రిటీలు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ ముంబైలోని పోలింగ్ బూత్‌లో ఓటు వేశాడు. నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్, అమితాబచన్, జయాబచన్ క్యూ లైన్లో నిలబడి ముంబైలోని పోలింగ్ కేంద్రంలో ఓటు వేశారు. మిగతా 2లో..

# ఏపీలో వైఎస్సార్‌సీపీకి ఓటమి తప్పదు

**- ప్రశాంత్ కిషోర్ వ్యాఖ్యలు - దేశంలో మరోసారి మోదీదే అధికారం**



న్యూఢిల్లీ (ప్రజా మంటలు):
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్ఆర్ సీపీ అధికారంలో కొనసాగబోదని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని అధికార పార్టీకి ఘోరమైన పరాజయం ఎదురు అవుతుందని తేల్చి చెప్పారు. తాము కచ్చితంగా గెలుస్తామని.. సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పినా ఫలితం ఉండబోదని అన్నారు. ఆయన నమ్మకం వ్యక్తం చేసినట్లుగానే రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ లాంటివారు కూడా చెబుతున్నారని.. వారి పార్టీలు ఎన్నికల్లో గెలవబోవని చెప్పారు. ప్రముఖ జర్నలిస్టు బర్కాదత్‌కు ఢిల్లీలో ఆదివారం ప్రశాంత్ కిషోర్ ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిషోర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల ఫలితాల్లో నా అంచనాలు తప్పయితే నా ముఖంపై పేడ పడుతుంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో నాతో సవాలు చేసిన అమిత్ షా ముఖంపై పేడ పడింది. అలాగే జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల అవుతాయి. మిగతా 2లో..

మొదటి పేజీ తరువాయి

# ఘోర విషాదం

రైసీ మరణ వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురిచేసింది. ఇరాన్- భారతదేశం మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం కోసం రైసీ చేసిన కృషిని మరవలేం. రైసీ కుటుంబ సభ్యులు, ఇరాన్ ప్రజలకు సంతాపం తెలియజేస్తున్నా. ఈ కష్ట సమయంలో ఇరాన్‌కు భారతదేశం అండగా నిలుస్తోంది అని' ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇబ్రహీం రైసీ, విదేశాంగ మంత్రి హెచ్ అమీర్ మృతి తనను తీవ్రంగా కలచి వేసింది. ఆ ఇద్దరు నేతలతో పలు సమావేశాల్లో పాల్గొన్నా. ఈ జనవరిలో ఓ సమావేశంలో కలిశాం. ఇద్దరు నేతల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం. ఈ కఠిన సమయంలో ఇరాన్ ప్రజలకు అండగా నిలబడతాం అని' విదేశాంగ మంత్రి జై శంకర్ ట్వీట్ చేశారు.

**ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్బర్**

ఇరాన్ తాత్కాలిక అధ్యక్షుడిగా మహమ్మద్ మొఖ్బర్ నియమితులయ్యారు. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ దీనికి ఆమోదముద్ర వేశారు. అధ్యక్షుడిగా ఉన్న ఇబ్రహీం రైసీ తాజాగా హెలికాప్టర్ ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. దీంతో ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ మొఖ్బర్‌ను తాత్కాలిక దేశాధ్యక్షుడిగా నియమించారు. రైసీ సంతాప సందేశంలో అలీ ఖమేనీ ఈ విషయాన్ని వెల్లడించారు. అదేవిధంగా దేశంలో ఐదు రోజుల సంతాప దినాలు ప్రకటించారు. ఇస్లామిక్ రిపబ్లిక్ రాజ్యాంగం ప్రకారం ఇరాన్ అధ్యక్షుడు అకస్మాత్తుగా మరణిస్తే ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఆ పదవిని చేపడతారు. దీనికి దేశ సుప్రీంలీడర్ ఖమేనీ ఆమోద ముద్ర అవసరం. అనంతరం ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్, పార్లమెంట్ స్పీకర్, న్యాయ విభాగాధిపతితో కూడిన ఓ కౌన్సిల్‌ను ఏర్పాటుచేస్తారు. ఈ క్రమంలోనే 50 రోజుల్లోపు కొత్త అధ్యక్షుడి కోసం ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. 1955లో ఇరాన్‌లోని డెజ్‌ఫుల్‌లో జన్మించిన మొఖ్బర్.. ప్రస్తుతం దేశ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్‌గా ఉన్నారు. 1980ల్లో ఇరాన్-ఇరాక్ యుద్ధ సమయంలో ఐఆర్‌జీసీ మెడికల్ కోర్‌లో అధికారిగా ఉన్నారు. ఖుజెస్థాన్ ప్రావిన్స్ డిప్యూటీ గవర్నర్‌గా పనిచేశారు. టెలికమ్యూనికేషన్స్, బ్యాంకింగ్ రంగాల్లో అనుభవం ఉంది. 2022లో ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర సమయంలో మాస్కోకు డ్రోన్లు, క్షిపణుల సరఫరా ఒప్పందాన్ని ఖరారు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అణు, బాలిస్టిక్ క్షిపణి కార్యకలాపాల్లో ప్రమేయంపై యూరోపియన్ యూనియన్ నుంచి ఆంక్షలూ ఎదుర్కొన్నారు.

**రైసీ దుర్మరణం.. సంతాప దినం ప్రకటించిన భారత్**

ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ హెలికాప్టర్ ప్రమాదంలో దుర్మరణం పాలైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రపంచ దేశాలుగ్భ్రాంతి వ్యక్తంచేశాయి. ఈ క్రమంలోనే రైసీ గౌరవార్థం భారత్‌లో మే 21న ఒక రోజు సంతాప దినం పాటించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దేశవ్యాప్తంగా జాతీయజెండాను అవనతం చేయడంతోపాటు అధికారిక వేడుకలకు దూరంగా ఉండాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. 1989లో ఇరాన్ తొలి సుప్రీంలీడర్ అయతొల్లా రుహోల్లా ఖొమేనీ కన్నుమూసిన సమయంలోనూ భారత్ మూడు రోజులు సంతాప దినాలు పాటించింది. అంతకుముందు రైసీ మృతిపై భారత ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విచారం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. "ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణవార్త తీవ్రగ్భ్రాంతికి గురిచేసింది. ఇరుదేశాల మధ్య సంబంధాల బలోపేతానికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఆయన కుటుంబసభ్యులకు, ఆ దేశ ప్రజలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను" అని ప్రధాని 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఇదిలాఉండగా.. ఈ హెలికాప్టర్ ప్రమాదంలో రైసీతోపాటు ఇరాన్ విదేశాంగ మంత్రి హుస్సేన్ అమీరబొల్లహియన్, తూర్పు అజర్‌బైజాన్ ప్రావిన్సు గవర్నర్ మలేక్ రహ్‌మతీ తదితరులు కన్నుమూశారు.

# బెంగాల్ అత్యధిక పోలింగ్

రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్, ముఖేష్ అంబానీ,నీతా అంబానీ కొడుకుతో కలిసి ముంబైలో ఓటు వేశారు. రతన్ టాటా, గాయకుడు ఉదిత్ నారాయణ్ ముంబైలో తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. నటి మాధురీ దీక్షిత్ ముంబైలోని పోలింగ్ బూత్ లో లైన్లో నిలబడి ఓటు వేశారు. నటి సోనాక్షి సిన్హా తన తల్లి పూనమ్ సిన్హాతో కలిసి ఓటు వేశారు. సారా అలీఖాన్, అమృతా సింగ్ తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. దేశవ్యాప్తంగా ఐదో దశ ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరుగుతోంది. ఉదయం నుంచి ఓటర్లు బారులుతీరి తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. దాంతో సాయంత్రం 5 గంటల వరకు సగటున 56.68 శాతం పోలింగ్ నమోదైంది. పశ్చిమబెంగాల్‌లో రికార్డు స్థాయిలో 73 శాతం పోలింగ్ జరిగింది. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం డాటాను షేర్ చేసింది. పశ్చిమబెంగాల్‌లో 73 శాతం, లధక్‌లో 67.15 శాతం, జార్ఖండ్‌లో 61.90 శాతం, ఒడిశాలో 60.55 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 55.80 శాతం, జమ్ముకశ్మీర్‌లో 54.21 శాతం, బీహార్‌లో 52.35 శాతం, మహారాష్ట్రలో అత్యల్పంగా 48.66 శాతం పోలింగ్ నమోదైంది. ముంబైలో ఉదయం నుంచి కూడా పోలింగ్ నిరాశాజనకంగానే సాగుతున్నది. అక్కడ సాయంత్రం 5 గంటల వరకు కూడా పోలింగ్ 50 శాతానికి మించలేదు. ముంబై నార్త్‌లో 46.91 శాతం, ముంబై నార్త్ సెంట్రల్‌లో 47.32 శాతం, ముంబై నార్త్ ఈస్ట్ 48.67 శాతం, ముంబై నార్త్ వెస్ట్ 49.79 శాతం, ముంబై సౌత్‌లో అత్యల్పంగా 44.22 శాతం, ముంబై సౌత్ సెంట్రల్‌లో 48.26 శాతం పోలింగ్ నమోదైంది.

# ఏపీలో వైఎస్సార్‌సీపీకి ఓటమి తప్పదు

నేను చెప్పింది నిజమైతే జగన్ మోహన్ రెడ్డి ముఖంపై పేడ పడుతుంది.. లేదంటే నాపై పడుతుందని ప్రశాంత్ కిషోర్ అన్నారు. ఎన్నికల ముందే ఓటమిని ఏ రాజకీయ నాయకుడు కూడా అంగీకరించరని పీకే తెలిపారు. తాను పదేళ్లకు పైగానే ఎన్నికల క్షేత్రంలో పని చేస్తున్నానని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజు నాలుగైదు రౌండ్లు పూర్తయిన తర్వాత వరకు కూడా రాజకీయ నాయకులు ఓటమిని అంగీకరించబోరని చెప్పారు. రాబోయే రౌండ్లలో తమకే మెజారిటీ వస్తుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేస్తుంటారని చెప్పారు. అటు చంద్రబాబు కూడా ఈ ఎన్నికల్లో గెలుస్తామని చెబుతున్నారని.. అయితే, జగన్ మాత్రం గతంలో కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ అన్నారు. మరోవైపు, దేశవ్యాప్త ఎన్నికల పరిణామాలపై ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గతంలో కంటే సీట్లు తగ్గవని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ, మోదీలపై అసంతృప్తి ఉందని.. అంతేకానీ, ఆగ్రహం లేదని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. కాబట్టి, బీజేపీకి 2019లో ఉన్న సీట్లకు సమానంగా కానీ, లేదంటే అంతకంటే ఎక్కువ సీట్లు వస్తాయని ప్రశాంత్ కిషోర్ చెప్పారు.

## భారత విద్యార్థులు ఎలా ఉన్నారు?

**కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా**

గత రెండు మూడు రోజులుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లపై దాడులు జరుగుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ గొడవలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వైద్య విద్యనభ్యసించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి కిర్గిజ్‌స్థాన్ వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్న వేళ.. సీఎం రేవంత్ స్పందించారు.

## బెంగళూరులో రేవ్ పార్టీ

హౌస్‌లో బర్త్ డే పార్టీ జరుగుతున్నట్లు సమాచారం అందుకున్న పోలీసులు ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత దాడి చేశారు. దాదాపు 100 మందికి పైగా పార్టీకి హాజరయ్యారు. వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే పార్టీకి వచ్చిన ఓ కారులో ఏపీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి సంబంధించిన స్టిక్కర్ దొరికింది. పార్టీలో పలు రకాల డ్రగ్స్ వాడినట్లు పోలీసులు గుర్తించారు. 17 గ్రాముల ఎండీఎంఏ పిల్స్, కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఫామ్ హౌస్ పరిసరాల్లో జాగ్వార్, బెంజ్ సహా ఖరీదైన 15 ఖరీదైన కార్లను జప్తు చేశారు. ఐదుగురిని అరెస్టు చేసిన ఎలక్ట్రానిక్ సిటీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ రేవ్ పార్టీలో లిక్కర్ తో పాటుగా పెద్ద ఎత్తున డ్రగ్స్ కూడా లభ్యం అయ్యాయి. జీఆర్ ఫామ్‌హౌస్ అనేది హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యక్తికి చెందినది తేల్చారు. ఈ పార్టీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నట్లు బెంగుళూరు పోలీసులు గుర్తించారు. టీవీ నటులు సహా, మోడల్స్, పలువురు వ్యాపార, రాజకీయ వారసులు కూడా రేవ్ పార్టీలో పాల్గొన్నట్లుగా చెబుతున్నారు. సీసీబీ సోదాల్లో ఎండీఎంఏ సహా పలు డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. జాగ్వార్ లాంటి ఖరీదైన కార్లతో పాటు మొత్తం ఐదుగురిని సీసీబీ అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బెంగళూరు శివారులో నిర్వహించిన రేవ్ పార్టీతో తనకు ఎలాంటి సంబంధం లేదని తెలుగు సినీనటి హేమ స్పష్టం చేశారు. ఈ విషయంపై ఆమె ప్రత్యేక వీడియో విడుదల చేశారు. 'నేను ఎక్కడకు వెళ్లలేదు. హైదరాబాద్‌లోనే ఉన్నాను. ఇక్కడ ఫామ్‌హౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నాను. నాపై వస్తోన్న వార్తలను నమ్మకండి. అవి ఫేక్ న్యూస్. అక్కడ ఎవరు ఉన్నారో నాకు తెలియదు. దయచేసి మీడియాలో నాపై వచ్చే వార్తలను నమ్మకండి' అని విజ్ఞప్తి చేశారు.

## డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియ సరళతరం

ఫోర్ వీల్ డ్రైవింగ్ టెస్ట్ సంస్థకు మూడెకరాల భూమి ఉండాలి. నిబంధనలకు అనుగుణంగా డ్రైవింగ్ టెస్టులు నిర్వహించడానికి అన్ని సౌకర్యాలు ఉండాలి. డ్రైవింగ్ శిక్షణ ఇచ్చే వారు కూడా హైస్కూల్ విద్య పూర్తి చేసుకోవడంతోపాటు డ్రైవింగ్‌లో ఐదేండ్ల అనుభవంతోపాటు బయో మెట్రిక్ టెక్నాలజీపై అవగాహన ఉండాలి. లైట్ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ నాలుగు వారాలు గానీ, కనీసం 29 గంటల శిక్షణ గానీ ఉండాలి. ఇందులో 21 గంటలు ప్రాక్టికల్, ఎనిమిది గంటలు థియరీ ఉండాలి. హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ కోసం ఆరు వారాలు, 39 గంటల శిక్షణ అవసరం. 31 గంటల పాటు ప్రాక్టికల్, మిగతా ఎనిమిది గంటలు థియరీ ఉంటుంది. ఈ నిబంధనలు పాటించే వారికి మాత్రమే డ్రైవింగ్ టెస్ట్ సర్టిఫికెట్ జారీచేసే అధికారం కల్పిస్తుంది కేంద్ర రోడ్డు రవాణా సంస్థ. ఇలా ప్రైవేట్ డ్రైవింగ్ సంస్థల ద్వారా తీసుకునే డ్రైవింగ్ సర్టిఫికెట్‌తో లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలి. అలా చేస్తే ఎటువంటి ఇతర పరీక్షల్లేకుండానే లైసెన్సు మంజూరు అవుతుంది. అయితే ముందుగా ఆర్టీవో ఆఫీసులో ఎల్ఎల్ఆర్ తీసుకున్న తర్వాత ఈ పక్రియ చేపట్టాల్సి ఉంటుంది.

## కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగింపు

**- జూన్ 3 వరకు కొనసాగింపు**

కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే.

## తడిచిన ధాన్యం కొంటాం..



అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా స్కూళ్లను ఆధునీకరిస్తున్నామని చెప్పారు. స్కూళ్లను మోడ్రన్ పాఠశాలలుగా చేసి చూపించడం ఇందిరమ్మ పాలన అన్నారు. దీనిపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి శ్రీధర్ బాబును అధ్యక్షుడిగా నియమించామని చెప్పారు. అదేవిధంగా జూన్ 2తో తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా పబ్లిక్ మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభకు సోనియా గాంధీతో పాటు తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన వారిని ఆహ్వానిస్తామన్నారు. వేడుకల నిర్వహణకు ఈసీకి లేఖ రాయాలని నిర్ణయించామన్నారు.

**కాళేశ్వరం మరమ్మతులకు నిర్ణయం!**

మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై నిపుణుల కమిటీ ఏం చెప్తే అది చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. మంత్రివర్గంలో మేడిగడ్డపై ఎన్‌డీఎస్ఏ ఇచ్చిన మధ్యంతర నివేదికపైనా చర్చించినట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. కాళేశ్వరంపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రిపోర్ట్ ప్రకారం.. మేడిగడ్డ పగుళ్లు, అన్నారం లీకేజీ, మూడో డ్యామ్ ప్రమాదం ఉందని కనుక చుక్క నీరు ఆపొద్దని గేట్లు తెరవాలని రిపోర్టులో ఉందన్నారు. కాళేశ్వరం విషయంలో ఎన్‌డీఎస్ఏ సూచనలకనుగుణంగా వ్యవహరిస్తామని చెప్పారు. 'మేడిగడ్డకు మరమ్మతులు చేస్తే.. సరి అవుతుందన్న గ్యారెంటీ లేదని, నీరు నిల్వ చేసే పరిస్థితి కూడా లేదని ఎన్‌డీఎస్ఏ కమిటీ చెప్పింది. అందుకే, తాత్కాలికంగా ఏమైనా ఏర్పాటు చేసైనా సరే రైతులకు నీరు ఇవ్వాలని భావిస్తున్నాం' అన్నారు. బ్యారేజ్‌ల సేఫ్టీపై ఎక్స్‌పర్ట్ కంపెనీలతో పరిశీలన చేయించి రిపోర్ట్ తీసుకుంటామన్నారు. ఆ రిపోర్ట్ ఆధారంగానే మరమ్మతులు చేపడుతామన్నారు. తక్కువ ఖర్చుతో నీటిని లిఫ్ట్ చేసేందుకు అవకాశం ఉంటే పరిశీలించాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు.

# భారత్‌లో పీవోకే విలీనం ఖాయం

**- హర్యానా ఎన్నికల ప్రచారంలో అమిత్‌షా**

**దిల్లీ (ప్రజా మంటలు):**

సార్వత్రిక ఎన్నికల సమయంలో పీవోకే అంశాన్ని లేవనెత్తిన భాజపా.. ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో కేంద్రమంత్రి అమిత్ షా ఈ విషయాన్ని మరోసారి ప్రస్తావించారు. కచ్చితంగా పీవోకే మన దేశంలో విలీనం అవుతుందని పేర్కొన్నారు. హరియాణాలోని కర్నల్‌లో సోమవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో పాల్గొన్న షా.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు."జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించిన 'ఆర్టికల్ 370'ను కాంగ్రెస్ తన హయాంలో రద్దు చేయలేకపోయింది. అందుకు కారణం బుజ్జగింపు రాజకీయాలే. అక్కడ ఉగ్రవాద చర్యలు పెరిగిపోయినప్పటికీ అడ్డుకోలేపోయింది. కానీ, మోదీ రెండోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ ఆర్టికల్‌ను రద్దు చేశారు. ప్రస్తుతం కశ్మీర్‌లో మన త్రివర్ణ పతాకం సగర్వంగా రెపరెపలాడుతోంది. మళ్లీ వచ్చేది మోదీ సర్కార్. త్వరలో పీవోకే భారత్‌లో విలీనం అవుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. మైనారిటీ ఓటు బ్యాంకును పొందేందుకే కాంగ్రెస్ అగ్రనేతలైన మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియాగాంధీ బాల రాముడి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనలేదని షా ఆరోపించారు. "ఖర్గే జీ.. మీరు ఎనిమిది పదుల వయసులో ఉన్నా.. దేశ పరిస్థితి గురించి సరిగా అర్థం చేసుకోలేపోయారు. కానీ, హరియాణా యువత కశ్మీర్ కోసం తమ ప్రాణాలు ఇవ్వగలరు" అని విమర్శించారు.

# పదవులు, హోదాలపై నాకు ఆసక్తిలేదు



**- నేను కేవలం కార్యసాధకుడిని మాత్రమే**

**- అధికారంలోకి వస్తే అమల్లోకి యూసీసీ, జమిలి**

**- ఒడిషా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ**

**భువనేశ్వర్ (ప్రజా మంటలు):**

పదవులు, హోదా ఇలా గుర్తింపు సాధించేందుకు ఈ భూమ్మీదకు రాలేదని, ప్రజలకు తనవంతు సేవ చేసేందుకే తన జీవితం అంకితమని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాను కేవలం కార్యసాధకుడిని మాత్రమేనని అన్నారు. ప్రముఖ వార్తా సంస్థ పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసందర్భంగా 'బ్రాండ్ మోదీ అంటూ తనపై వస్తున్న ప్రశంసలకు ఆసక్తికరంగా స్పందించారు. ప్రజా విశ్వాసమే తనకు ఆ పేరు పెట్టిందన్నారు."2047 నాటికి దేశాన్ని వికసిత భారత్‌గా తీర్చిదిద్దడమే నా లక్ష్యం. దాన్ని సాధించేందుకు నేను ఏం చేసేందుకైనా వెనుకాడను. నేను కేవలం కార్యసాధకుడిని మాత్రమే. ఎవరు ఎక్కడ ఉండాలో, ఏమవ్వాలో నిర్ణయించేది దేశ ప్రజలే. 'బ్రాండ్ మోదీ' అనే పేరు సాధించేందుకు నేనేం ప్రత్యేకంగా ఏం చేయలేదు. రెండు దశాబ్దాలకు పైగా ఈ ప్రజా జీవితంలో ప్రజల్లో నేను చూరగొన్న విశ్వాసం ఫలితమే ఆ పేరు. వారి జీవితాలను బాగు చేసేందుకు నేను చేస్తున్న నిస్వార్థ సేవ, నిరంతర ప్రయత్నాలు వారు ప్రత్యక్షంగా చూస్తున్నారు. నేనూ మనిషినే. తప్పులు జరుగుతుంటాయి. కానీ, ఇప్పటివరకు చెడు ఉద్దేశంతో నేనేదీ చేయలేదు" అని మోదీ తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి పౌరస్మృతి జమిలి ఎన్నికలపై ప్రధాని కీలక వ్యాఖ్యలు చేశారు. అధికారంలోకి వచ్చిన తొలి 100 రోజుల్లో యూసీసీ, ఒకే దేశం - ఒకే ఎన్నిక (ూనివ ఔజీబితినీని ూనివ ఇశ్రీవఱబితినీని)పై చట్టం తీసుకొస్తారా అని ప్రశ్నించగా.. "ఈ రెండూ భాజపా మేనిఫెస్టోలో భాగమే. ఇచ్చిన హామీలను మేం తప్పకుండా నెరవేరుస్తాం. అధికారం చేపట్టాక తొలి 100 రోజుల్లో అమలుచేయాల్సిన ప్రణాళికను ముందే నిర్ణయించుకోవడం నాకు సీఎంగా ఉన్నప్పటి నుంచే అలవాటు. కేంద్రంలోనూ గత రెండు పర్యాయాలు అలాగే చేశా. మూడోసారి అధికారంలోకి వచ్చాక దీనికి మరో 25 రోజులు అదనంగా చేర్చాలనుకుంటున్నాం. ఈసారి 125 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం" అని మోదీ వివరించారు. దక్షిణాదిలో భాజపా అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని మోదీ ఆశాభావం వ్యక్తంచేశారు. దక్షిణాది రాష్ట్రాల్లో భాజపా కు మద్దతు లేదనే అపోహలను ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. "2019 ఎన్నికలను చూస్తే ఆ సమయంలోనూ భాజపా మెజార్టీ సాధించిన అతిపెద్ద పార్టీగా గుర్తింపు పొందింది. ఇప్పుడు కూడా అలాగే జరుగుతుంది. ఈసారి మిత్రపక్షాలు ఎన్డీయేకు మరిన్ని సీట్లను జత చేస్తాయి. ఈ ఎన్నికల్లో దక్షిణాదిలో భాజపాకు సీట్ల వాటా, ఓట్ల శాతంలో పెరుగుదల కనిపిస్తుంది" అని ఆయన అన్నారు. 543 లోక్‌సభ స్థానాల్లో దక్షిణ భారతదేశంలోనే 131 స్థానాలు ఉన్నాయని, కర్ణాటక నుంచి భాజపాకు మెజార్టీ సభ్యుల మద్దతుందని మోదీ అన్నారు. ఇప్పటివరకు వివిధ దశల్లో జరిగిన ఎన్నికల్లో ఎన్డీయే ముందుందని, ఇండియా కూటమి కొన్ని రాష్ట్రాల్లో ఖాతా తెరవడానికి కూడా కష్టపడుతుందని మోదీ విమర్శించారు.

చివరి రోజుల్లో నా తల్లికి ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స: మోదీ

సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి విజయం సాధించేందుకు ప్రయత్నాలు చేస్తోన్న భాజపా ముమ్మర ప్రచారం చేస్తోంది. విపక్ష పార్టీలను ఎండగడుతోంది. ఈ క్రమంలో పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రధాని మోదీ ఇదే అంశంపై మాట్లాడారు. ఈసందర్భంగా తన తల్లి హీరాబెన్‌ను గుర్తు చేసుకున్న ఆయన.. ఆమె సాధారణ జీవనం గడిపారని, చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స పొందారని వెల్లడించారు."అసలు ఈ బ్రాండ్ అంటే ఏమిటో.. అది ఎలా పనిచేస్తుందో నాకు తెలియదు. ప్రజలు నా జీవితం, పని తీరును చూస్తున్నారు. 13 ఏళ్లు ముఖ్యమంత్రిగా పని చేశా. పదేళ్లుగా ప్రధానిగా ఉన్నా.. నా తల్లి చివరి రోజుల్లో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందారు. అలాంటప్పుడు దేశానికి బ్రాండ్ అవసరం లేదు. నా జీవితం కొంతవరకు భిన్నంగా ఉంటుందని అర్థం చేసుకోవచ్చు" అని ప్రధాని పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దుస్తుల విషయంలో మాజీ సీఎం తనపై చేసిన ఆరోపణలను ప్రధాని గుర్తు చేసుకున్నారు. "మోదీకి 250 జతల దుస్తులు ఉన్నాయంటూ మాజీ సీఎం అమర్‌సిన్హా చౌధరీ ఆరోపించారు. అది నా రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న అతిపెద్ద ఆరోపణ. అది తప్పైనప్పటికీ.. నాపై వచ్చిన ఆరోపణలను అంగీకరిస్తున్నట్లు నాడు ఓ బహిరంగ సభలో చెప్పాను. రూ. 250 కోట్లు దోచుకునే సీఎం కావాలా? 250 జతల దుస్తులున్న ముఖ్యమంత్రి కావాలా? అని ప్రజలను అడిగాను. ప్రజలు మాత్రం 250 జతల దుస్తులున్న సీఎం పనిచేస్తాడంటూ ముక్తకంఠంతో నినదించారు. ఆ తర్వాత నాపై ఆరోపణలు చేసే ధైర్యం ప్రత్యర్థులు చేయలేదు" అని మోదీ పేర్కొన్నారు. కాగా.. ప్రతీ ఎన్నికల సమయంలో ప్రధాని తన తల్లి పాదాలు తాకి ఆశీర్వాదం తీసుకునేవారు. కానీ, 2022లో ఆమె కన్నుమూసిన సంగతి తెలిసిందే. తన తల్లిని గుర్తు చేసుకుంటూ.. "అమ్మ ఆశీర్వాదం లేకుండా తొలిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నా. ఈ రోజు 140 కోట్ల మంది భారతీయులు, లక్షలాది మంది తల్లుల దీవెనలు నాకున్నాయి. వారు నాపై చూపే అభిమానం, ప్రేమలే అండగా ఉన్నాయి" అని భావోద్వేగానికి గురయ్యారు.

పూరి జగన్నాథ ఆలయంలో పూజలు

సార్వత్రిక ఎన్నికలు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ప్రధాని మోదీ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. సోమవారం ఒడిశాలో పర్యటించిన ఆయన.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పూరీ జగన్నాథ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బీజేడీ ప్రభుత్వ పనితీరుపై ధ్వజమెత్తారు. ఆ పార్టీ పాలనలో దేవాలయానికి కూడా రక్షణలేకుండా పోయిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో జగన్నాథుడి ఆలయం సురక్షితంగా లేదు. గత ఆరేళ్ల నుంచి రత్న భాండాగారం తాళం చెవులు కనిపించడం లేదు' అని మోదీ విమర్శించారు. కొద్దిరోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇదే విషయంపై స్పందించిన సంగతి తెలిసిందే. 'కొన్నాళ్లుగా కోట్లాదిమంది పూరీ జగన్నాథ్ స్వామి భక్తులు రత్నభాండాగారం గురించే ఆలోచిస్తున్నారు. ఈ భాండాగారం తాళం చెవుల మిస్టరీని బయటపెట్టాలని కోరుకొంటున్నారు. నవీన్ పట్నాయక్ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారు. వారి నమ్మకాలు, విశ్వాసాలతో ఆడుకుంటున్నారు. నకిలీ తాళాలు ఎవరు తయారుచేశారని ప్రశ్నించారు. ఆ భాండాగారంలో అప్పటి రాజులు, భక్తులు దేవతా మూర్తులకు కానుకగా సమర్పించుకున్న విలువైన ఆభరణాలు ఉన్నాయి. దీనిని 1985లో చివరిసారిగా తెరిచారు. చాలాకాలంగా దానిని తెరవనందున లోపల పరిస్థితి ఎలా ఉందన్న దానిపై స్పష్టత లేదు. దాంతో 2018 ఏప్రిల్ 4న భాండాగారం పరిశీలనకు వెళ్లిన నిపుణుల బృందం రహస్య గది తాళం చెవి లేకపోవడంతో లోపలికి వెళ్లలేకపోయింది. ఆ విషయం బయటకు తెలియడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమైంది. 2009 నుంచి ఒడిశాలో నవీన్ పట్నాయక్ (బీజేడీ) ప్రభుత్వం అధికారంలో ఉంది. 2014లో మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నవీన్ లోపాయికారీగా మద్దతు ఇస్తూ వస్తున్నారు. పార్లమెంటులో మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లులన్నింటికీ బీజేడీ మద్దతిచ్చింది. దీనికి బదులుగా కేంద్రం ఆ రాష్ట్రానికి అన్నివిధాలా సహకరించింది. ప్రస్తుత ఎన్నికల్లో రెండు పార్టీలు ఒంటరిగా పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సోమవారం ఒడిశాలో పర్యటించారు. ఈ సందర్భంగా.. పూరీలోని ప్రసిద్ధ జగన్నాథ ఆలయంలో ప్రార్థనలు చేశారు. అనంతరం ప్రధాని మోడీ ట్వీట్ చేస్తూ.. 'పూరీలో మహాప్రభు జగన్నాథుడిని ప్రార్థించాను. ఆయన ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాపై ఉండాలి మమ్మల్ని పురోగతి కొత్త శిఖరాలకు తీసుకువెళ్లాలని' తెలిపారు. పూజలు నిర్వహించిన తర్వాత.. మార్చికోట్ చౌక్ నుండి పూరీలోని మెడికల్ స్క్వేర్ వరకు రెండు కిలోమీటర్ల రోడ్ షోలో పాల్గొన్నారు. బీజేపీ పూరీ లోక్‌సభ అభ్యర్థి సంబిత్ పాత్రతో కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ.. రత్న భాండార్ తాళాలు మిస్ కావడంపై అధికార బీజేడీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. 25 ఏళ్లుగా బిజూ జనతా దళ్ ప్రభుత్వం ఉన్నా రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి చెందలేదని విమర్శించారు. బీజేడీ హయాంలో పూరీలో ఉన్న జగన్నాథ ఆలయం కూడా సురక్షితం లేదని ఆరోపించారు. రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడ్డాక అన్ని సమస్యలకూ పరిష్కారం దొరుకుతుందని వెల్లడించారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో దేశ ప్రజలంతా చూశారన్నారు. 21వ శతాబ్దపు ఒడిశా అభివృద్ధిలో వేగం కావాలని, అది కేవలం బీజేపీ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. గత 10 రోజుల్లో ప్రధాని మోదీ ఒడిశాలో పర్యటించడం ఇది రెండోసారి. ఒడిశాలో ఎన్నికల ముందు బీజేపీ, బీజేడీ పొత్తు పెట్టుకున్నాయి. ఆ తర్వాత విఫలమవడంతో ఆ పార్టీల మధ్య పోరు మరింత ముదిరింది. 2009లో తమ భాగస్వామ్యాన్ని ముగించడానికి ముందు బీజేపీ-బీజేడీ తొమ్మిదేళ్ల పాటు ఒడిశాను పొత్తుతో పాలించాయి.



# పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు



### - అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు: మంత్రి పొంగులేటి

ఖమ్మం (ప్రజా మంటలు):
తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హాల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలనుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా' అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పేదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మధ్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో వ్యతిరేకత

### - అంతా జూఠా అని తేలింది
### - కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి:హరీశ్‌రావు



నల్లగొండ (ప్రజా మంటలు):
బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవరకొండలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్‌సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్‌రావు కోరారు. కాంగ్రెస్‌కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే? రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం దేవరకొండకు హరీశ్‌రావుకు చేరుకుని రవీంద్ర కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి**

కిర్గిజ్‌స్థాన్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. అక్కడి వారిని క్షేమంగా రప్పించాలని అన్నారు. కిర్గిజ్‌స్థాన్ దేశంలో భారత్, పాకిస్తానీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని అక్కడి స్థానికులు దాడులకు తెగబడుతున్నారు. రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. అక్కడ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా చాలా మంది ఉన్నారు. తెలంగాణలోని విద్యార్థులు కూడా చదువుతున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఓ ట్వీట్ చేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కక్‌లోని భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హింసలో పలువురు భారతీయ విద్యార్థులు గాయపడ్డారు. భారతీయ విద్యార్థులతోపాటు వివిధ దేశాల విద్యార్థులపై స్థానికులు దాడులు చేయడంతో పరిస్థితి దిగజారింది. కిర్గిజ్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం వెంటనే పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయాన్ని, భారత ప్రభుత్వ అధికారులను గౌరవనీయులైన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ని, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరుతున్నాను. ఈ సంక్షోభాన్ని గ్టటెక్కడానికి, విద్యార్థుల భద్రతపై వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి దౌత్యపరంగా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## జూన్ 8న చేపప్రసాదం పంపిణీ

### వెల్లడించిన బత్తిన కుటుంబ సభ్యులు



హైదరాబాద్, (ప్రజా మంటలు):
మృగశిర కార్తె సందర్భంగా ప్రతి ఏడాది.. బత్తిని కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో చేప ప్రసాదం అందిస్తున్నారు. ఈ ఏడాదికూడా చేప ప్రసాదం పంపిణీకి బత్తిని ఫ్యామిలీ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన వివరాలను వారు మీడియాకు వెల్లడించారు. ఈ ఏడాది మృగశిర కార్తె జూన్ 8న శనివారం ఉదయం పదకొండు గంటలకు ప్రవేశిస్తుంది. జూన్ 8 ఉదయం పదకొండు గంటల నుంచి జూన్ 9వ తేదీ ఉదయం పదకొండు గంటల వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో చేప ప్రసాదం పంపిణీ జరుగుతుందని తెలిపారు. చేప ప్రసాదం పూర్తిగా ఉచితంగా భక్తులకు అందిస్తామని అన్నారు. వివిధ ఫౌండేషన్ల సహకారంతో.. మెడికల్ సర్వీస్, భోజన సౌకర్యం, మంచి నీటి సరఫరా 24 గంటల పాటు ఉచితంగా భక్తులకు ఇస్తామని చెప్పారు. ఆస్తమా, ఉబ్బసం, దమ్ము, దగ్గు వంటి శ్వాస సంబంధ వ్యాధుల నివారణకు చేప మందు ప్రసాదాన్ని అందిస్తున్నామని పేర్కొన్నారు. చేప ప్రసాదం పంపిణీకి గత ప్రభు త్వాలు అన్ని ఏర్పాట్లు చేసిన విధంగానే.. ఈ ప్రభుత్వాన్నిసైతం తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. చేప ప్రసాదం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

## ఏసీబీ వలలో కమలాపూర్ తహసీల్దార్ మాధవి



హన్మకొండ మే 20 (ప్రజా మంటలు)
రైతు వద్ద లంచం తీసుకుంటూ తహసీల్దార్ మాధవి రెడ్ హ్యాండెడ్ గా ఏసిబికి దొరికిపోయారు. కమలాపూర్ తహసిల్దార్ ఆఫీస్ లో ఏసీబీ సోదాలు కొనసాగుతునన్నాయి. కమలాపూర్ మం. కన్నూరుకు చెందిన కసరబోయిన గోపాల్ దగ్గర విరాసత్ రిజిస్ట్రేషన్ కోసం 30,000 రూపాయలు లంచం డిమాండ్ చేసిన తహసిల్దార్ మాధవి డిమాండ్ చేయగా, 5,000 రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. సదరు అధికారిపై అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయి తహసిల్దార్ కార్యాలయంలో మరో మూడు అవినీతి చేపలు ఉన్నాయని, ప్రతి చిన్న పనికి పైసలు ఆడుగుతున్నట్లు భాదితులు ఆరోపిస్తున్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఘోరప్రమాదం

### - లోయలో పడ్డ వ్యాన్ - 18మంది కూలీల దుర్మరణం

రాయపూర్ (ప్రజా మంటలు):
ఛత్తీస్‌గఢ్ లోని కవార్థా జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళు న్న పికప్ వాహనం బోల్తాపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగం కారణంగా వాహనం అదుపు తప్పి బోల్తాపడినట్టు ప్రాథమిక విచారణలో తెలిసింది. స్థానిక అధికారులు ఘటనా స్థలానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. పికప్ వాహనం బోల్తాపడి భారీ దుర్ఘటన చేటుచేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసింది. బాధితులకు తక్షణ సాయం అందిస్తామని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అరుణ్ సావో ఒక ట్వీట్‌లో సంతాపం తెలిపారు. అడువుల్లో తేయాకు సేకరించి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసిందని చెప్పారు. ఈ ప్రమాదంలో 15 మంది మరణించగా, 10 మంది గాయపడినట్టు కబీర్‌థామ్ పోలీస్ సూపరిటెండెంట్ డాక్టర్ అభిషేక్ పల్లవ్ ధ్రువీకరించారు.

# హామీలు నెరవేర్చకుండా మాపై విమర్శలా?




- బిఆర్ఎస్ పాలనలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం
- ప్రైవేట్ రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం
- అబద్దాల ప్రచారంతో కాంగ్రెస్ గద్దెనెక్కింది
- గ్రాడ్యుయేట్లు ఈ ప్రభుత్వానికి కర్రుకాల్చి వాతపెట్టాలి
- ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కేటీఆర్

భద్రాద్రి కొత్తగూడెం (ప్రజా మంటలు):
పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రభుత్వ రంగంలో 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చాం.. ప్రయివేటు రంగంలో 24 లక్షల మందికి ఉపాధి కల్పించాం. అయినప్పటికీ నిరుద్యోగులకు, యువతకు దూరం అయ్యామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. తాము ఇచ్చిన ఉద్యోగాల విషయంలో సరిగా ప్రచారం చేసుకోలేక పోయామని అన్నారు. అలాగే అబద్దాలతో కాంగ్రెస్ గద్దెనెక్కిందని అక్కసు వెళ్లగక్కారు. పట్టభద్ర ఎమ్మెల్సే ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కెటిఆర్ ప్రచారం చేశారు. ఇత్తందు, భద్రాచలం తదితర ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. ఇల్లందు నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో కేటీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ఐదారు నెలల కిందట కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలని ఊదరగొట్టి, మొత్తానికి అరచేతిలో వైకుంఠం చూపెట్టి అధికారంలోకి వచ్చింది. అధికారం కోల్పోయినందుకు బాధలేదు. అధికారం శాశ్వతం కాదు. మార్పు అని ఓటేసిన పాపానికి.. గత ప్రభుత్వంలో ఏం జరిగింది..? ఈ ప్రభుత్వంలో ఏం జరుగుతుంది..? అనేది తెలంగాణ ప్రజలకు అర్థమవుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. నిరుద్యోగులు, యువతకు మేం దూరమయ్యాం. గత పదేండ్లలో దేశంలో ఎక్కడా చేయని విధంగా ఉపాధి కల్పన కల్పించాం. 2014 నుంచి 2024 వరకు కేసీఆర్ ప్రభుత్వం 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చింది. ఏ డిపార్ట్‌మెంట్‌లో ఎన్ని ఉద్యోగ నియమాకాలు జరిగాయో లెక్కలతో సహా మీ ముందు పెడుతాం. ఈ దేశంలో ఇంతకంటే గొప్పగా ఉపాధి కల్పన జరగలేదు. మీరేన్ని ఉద్యోగాలు భర్తీ చేశారో చెప్పండి అని అడిగితే కాంగ్రెస్, బీజేపీ నాయకుల వద్ద సమాధానం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ చేసినప్పటికీ ఈ ప్రభుత్వం పని చయలేదని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరిగింది. చదువుకున్న యువత ఈ వాదనకు ఆకర్షితులై మాకు దూరమయ్యారు. దయచేసి వాస్తవాలను తెలుసుకోవాలని మనవి. మేం ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని మేం ప్రచారం చేసుకోలేదు. అది మా తప్పు. ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉద్యోగం రాదు కాబట్టి ప్రయివేటు రంగంలో ఉద్యోగాలు కల్పించాం. ప్రయివేటు రంగంలో పెట్టుబడులు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించాం. దాదాపు 24 లక్షల మందికి ఉపాధి అవకాశాలు సృష్టించాం. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో ఉపాధి కల్పనకు ప్రయత్నం చేశామని కేటీఆర్ తెలిపారు. మహబూబాబాద్ జిల్లాను చేయడమే కాకుండా మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేశాం. వైద్య విద్య చదవే అవకాశం దొరికింది. కొత్తగూడెంలో కూడా మెడికల్, నర్సింగ్ కాలేజీ, ఖమ్మంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దే. 65 ఏండ్లలో తెలంగాణలో ఏర్పాటైంది 3 మెడికల్ కాలేజీలు మాత్రమే. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ నాయకత్వంలో 33 మెడికల్, నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశాం. విద్యావ్యాప్తి, ఉపాధి కల్పనకు, ప్రయివేటు రంగంలో పెట్టబడులకు, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కృషి చేశామని కేటీఆర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఓ విద్యావంతుడు పోటీ చేస్తున్నాడు.. కాంగ్రెస్ తరపున ఓ బ్లాక్ మెయిలర్ పోటీ చేస్తున్నాడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేశ్ రెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. ప్రజా జీవితంలోకి వచ్చిన విద్యావంతుడు ఏనుగుల రాకేశ్ రెడ్డి. కాబట్టి ఓటేసే ముందు అభ్యర్థుల గుణగణాలను పరిశీలించి ఓటేయాలని కోరుతున్నాను అని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు మనకు కావాల్సింది ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులు.. ప్రభుత్వాన్ని ప్రశంసించే గొంతులు కాదు. మనకు కావాల్సింది ధిక్కారు స్వరాలు.. అధికార స్వరాలు కాదు. ఇవాళ శాసనసభలో కాంగ్రెస్ పార్టీకి మందబలం ఉంది. మాట తప్పినా మమ్మల్ని అడిగేవారు ఎవరూ లేరనే ధీమా ఉంటది. అదే మండలిలో మన నాయకులు ఉంటే ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీసే అవకాశం ఉంటుంది. పచ్చి అబద్దాలు చెప్పి రేవంత్ ప్రజలను మోసం చేస్తున్నాడు. ఆరు గ్యారెంటీలకు ఐదు గ్యారెంటీలు అమలు చేశానని రేవంత్ నిస్సిగ్గుగా చెబుతున్నాడు. ఒక్క ఫ్రీ బస్సు మాత్రమే అమలైంది. ఫ్రీ బస్సుపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందని కేటీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాట్లప్పుడు కేసీఆర్ రైతుబంధు వేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఓట్లప్పుడు రేవంత్ రెడ్డి రైతుబంధు వేశారని టీఆర్ పేర్కొన్నారు. నాట్లప్పుడు రైతుబంధు వేస్తే లాభం.. కోతలప్పుడు వేస్తే ఏం లాభం అని రేవంత్ సర్కార్‌ను కేటీఆర్ నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో వ్యవసాయం బాగైంది. 2014లో వ్యవసాయ ఉత్పత్తుల్లో తెలంగాణ 14వ స్థానంలో ఉండే. 2023 నాటికి వ్యవసాయ ఉత్పత్తుల్లో ముఖ్యంగా వరి ధాన్యంలో హర్యానా, పంజాబ్‌ను తలదన్ని అగ్రస్థానానికి ఎగబాకింది. రైతు కుటుంబాలకు భరోసా ఇచ్చే విధంగా కేసీఆర్ రైతుబంధు పథకాన్ని ప్రవేశపెట్టిండు. నాకు ఒక్క అవకాశం ఇస్తే డిసెంబర్ 9న 2 లక్షల రుణమాఫీ చేస్తానని రేవంత్ అన్నాడు. జూన్ 9 వస్తుంది.. ఆరు నెలలు గడిచిపోయింది. కానీ రుణమాఫీ కాలేదు. హామీలు అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కడిగి పారేయాలంటే.. దమ్మున్న ఏనుగుల రాకేశ్ రెడ్డిని గెలిపించాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలను తాను ఇచ్చానని రేవంత్ అబద్ధపు ప్రచారం చేసుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు. పచ్చి అబద్దాలు చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి విద్యావంతులు కర్రుకాల్చి వాత పెట్టాలి. మీరు ఉదాసీనంగా ఉంటే మరిన్ని అబద్దాలాడుతూ, అసలు హామీలే ఇవ్వలేదని అంటారు. మొదటి ఏడాదిలోపే 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానని రేవంత్ హామీ ఇచ్చిండు. ఇప్పటి వరకు ఒక్క నోటిఫికేషన్ కూడా కొత్తగా ఇవ్వలేదు. కానీ 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని బుకాయిస్తున్నాడు దబాయిస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఫీజుల్లేకుండా ప్రభుత్వ ఉద్యోగాల దరఖాస్తులను స్వీకరిస్తామని చెప్పారు. కేసీఆర్ హయాంలో టెట్‌కు దరఖాస్తు ఫీజు రూ. 400 పెడితే.. ఇదే రేవంత్ నానా యాగీ చేసిండు. ఇవాళ టెట్ పరీక్షకు వెయ్యి పెట్టిండు. ఇలాంటి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి. మొదటి కేబినెట్ సమావేశంలో మెగా డీఎస్సీ వేస్తామన్నారు. ఆ హామీ కూడా నెరవేరలేదు. సింగరేణిలో 24 వేల వారసత్వ ఉద్యోగాలు ఇచ్చాం. సింగరేణిని అదానీకి అమ్మేందుకు రేవంత్ సిద్ధంగా ఉన్నాడు. ఇదే విషయంపై మోదీతో రేవంత్ కూడబలుక్కున్నాడు. చివరకు సింగరేణిని కూడా ప్రయివేటుపరం చేస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.



## మాతృభాషబిమధుర భాష




"అమ్మ పదవ తరగతి పరీక్ష ఫలితాలు వచ్చాయి. నేను అన్ని సబ్జెక్టులు పాసయ్యాను "అని అశోక్ చెప్పగానే కంగ్రాట్స్ అంటూ అమ్మ అశోక్ నోటిని పంచదారతో తీపి చేసింది. ఇంట్లో ఉన్న నాన్న అక్క తాతయ్య నాయనమ్మలు కూడా శుభాకాంక్షలు తెలియజేశారు. కానీ అశోక్ మొహంలో ఎంత మాత్రం సంతోషం లేదు .ఇది గమనించిన అశోక్ వాళ్ళ నాన్న ఎందుకు దిగాలుగా ఉన్నావు. ఎందుకు సంతోషం గా లేవని ప్రశ్నిస్తే బోరున విలపించాడు .

నాన్న ఏడుస్తున్న అశోక్ ను ప్రేమగా తన చేతులతో దగ్గరకు తీసుకొని తల నిమురుతూ అడిగాడు . "ఎందుకు ఏడుస్తున్నావు అందుకు గల కారణం ఏమిటని అడిగితే" బిక్క మొహం వేసుకొని నాన్న" నేను పదవ తరగతి పరీక్ష ఫలితాలలో మాతృభాష తెలుగు తప్ప, మిగిలిన అన్ని సబ్జెక్టులో ఎక్కువ మార్కులు సాధించాను. అందులో ఎక్కువ మార్కులు వస్తే టాపర్ గా నిలిచేవాడిని. మీరు ఎన్నిసార్లు చెప్పినా కూడా నేను మాతృభాష తెలుగును చిన్నచూపు చూశాను. సరిగ్గా చదవలేదు. అంతా నాకే వస్తుందని అతి చేశాను . ఫలితంగా తగిన శాస్తి జరిగిందంటు"విలపించాడు.

అశోక్ ను వాళ్ల నాన్న ఊరడిస్తూ" ఏం పర్వాలేదు. జరిగిందేదో జరిగిపోయింది. ఇకమీదట అన్ని భాషలను సమానంగా చదవాలి. నిర్లక్ష్యం చేయకూడదు. మాతృభాషను నిర్లక్ష్యం చేస్తే మనల్ని మనం అవమానపరుచుకున్నట్లే." మన మాతృభాష మాధుర్యం యే భాషకు కూడా లేదు .అందుకే "దేశభాషలందు తెలుగు లెస్స" అంటూ , "ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ ఈస్ట్ "అని తెలుగు భాష మాధుర్యాన్ని గొప్పవాళ్లు ప్రపంచానికి చాటి చెప్పారు .అందుకే ఇతర భాషలను నేర్చుకోవాలి కానీ, అందుకు ప్రాతిపదికగా ఉన్న మాతృభాషను చిన్నచూపు చూడొద్దు. అని చెప్పగానే అశోక్ "నన్ను క్షమించండి" ఇకమీదట ఇలాంటి నిర్లక్ష్యం చేయనున్నాడు.

నీతి: మాతృభాషను మరవకుబినిర్లక్ష్యం చేయకు

– యాదవరం చంద్రకాంత్ గౌడ్, సిద్ధిపేటజి




# గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు, ఆ తరవాత పార్మలెంట్ ఎన్నికలు కూడా ముగిసాయి. జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, మంగలాలు, జడ్పీల ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్‌ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో సీట్లు సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామంటున్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయాలి. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపట్టాలి. లాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ అర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రాసమస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగడం లేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టిస్తున్నారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను భ్రష్టు పట్టించారు. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగిస్తున్నారు. ఎన్నికైన సర్పంచ్‌లను దమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించకుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిస్తున్న తీరు వల్ల గ్రామాల సమగ్ర అభివృద్ధికి నోచుకోవడం లేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. ఇప్పటికీ ఆరుబయట మల విసర్జన అన్నది అలవాటుగా కొనసాగుతోంది. నిత్యం టీవీల్లో పత్రికల్లో ప్రకటనల ద్వారా ప్రజల్లో చైతన్యానికి కృషి చేస్తున్నా వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు పూర్తి కావడం లేదు. అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. వ్యక్తిగత మరుగుదొడ్ల కు 12వేల ఆర్థిక సాయం అందిస్తున్నా గ్రామాల్లో ప్రజలు వెంటనే మరుగదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావడం లేదు. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామాలను యూనిట్‌గా చేసి సర్పంచ్‌లకు బాధ్యత అప్పగించి ఉంటే ఇది వందశాతం సక్సెస్ అయ్యి ఉండేది. కానీ గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్÷–లను బాధ్యులను చేయడం లేదు. అందుకే వ్యక్తిగత మరుగుదొడ్లకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది.పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుద్ధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తు న్నాయి. గ్రామ పంచాయతీల్లో సరిపడా పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడం సమస్యలకు కారణమవుతోంది. ఎక్కడి చెత్త అక్కడే పేరుకు పోతోంది. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు. ఆర్థికంగా బలోపేతం కాగలవు.



### చల్లని అతిథి

గ్రీష్మ తాపానికి తోడుగా,
ఓట్లపండగకై విచ్చేసిన
రణగొణధ్వనుల,
ఊకదంపుడు ఉపన్యాసాల అతిథులతో,
వేడెక్కిన జనావళి అవస్థలను
నింగినుండి తొంగిచూసిన
నీలిమేఘాల ఎద ద్రవించగా,
వీచిన చల్లని గాలులు
మానవాళి తనువులను తాకగా,
నభము నుండి మేఘమాలికలు
వానజల్లులను పదే, పదే
పూలజల్లులా కురిపిస్తూ
మురిపెంతో ముంచెత్తుతోంటే,
కొత్తపెళ్లి కూతుళ్ళులా సిగ్గులమొగ్గలై
సింగారాలు పోతూ,
చెట్టూ,చేమా తలలాడిస్తోంటే,
పులకించిన పుడమితల్లి,
ఆనందోత్సాహాలతో
నెమలిలా పురివిప్పి నాట్యమాడగా,
మల్లెల సుగంధాలకు తోడైన
ప్రకృతి పరవళ్లు,మట్టి పరిమళాలు
మనసులను మరులుగొలపగా,
మేనును తన్మయత్వం చేసిన
ఆ ఆహ్లాదపు జల్లులు,
అలసి,సొలసిన తనువులకు
మోదం కలిగించగా,
అందరి కళ్ళల్లో ఆనందం హరివిల్లై
రంగుల మెరుపులు దీపించె.

ప్రకృతి ఎంత గొప్పదో కదా!

వేమూరి శ్రీనివాస్
తాడేపల్లిగూడెం,
9912128967

## వ్యక్తిగత మరుగుదొడ్లపై అవగాహన కరవు

### ప్రకటనలు ఇస్తున్నా ఫలితం రావడం లేదు - ప్రజల్లో కానరాని నిత్య చైతన్యం

అమరావతి,మే20(ప్రజామంటలు):

దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం ప్రచారం ఉధృతం చేసినా ఆశించన లక్ష్యాన్ని చేరుకోవడం లేదు. గ్రామసీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్రప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలంగాణలోని మెదక్‌తో సహా ఎనిమిది జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో జనగామ అనతికాలంలోనే లక్ష్యం సాధించింది. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు వాసులు ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనికి తోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబందించినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలతో ప్రచార బృందాల్ని ఏర్పాటు చేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేసింది. ఏపీలోని 1410 గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేందప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. ఏపీలో ఇప్పటికే లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటు తో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. నాడునేడుతో పాఠశాలలను అభివృద్ధి చేసింది.

## అందరిలో మనం ఉండాలి !

తిరుమల, మే 20 (ప్రజామంటలు):

సర్వ ప్రాణికోటికీ నేను మిత్రుణ్ని అని తెలిసిన వాడు శాంతి పొందుతాడు' అని శ్రీకృష్ణ ఉవాచ. ' ఎందుకంటే ఈ భూమండలం మీదున్న ప్రాణకోటితోనే మన జీవనం పెనవేసుకుని ఉంది. అలాగా తోటివారిని గౌరవిస్తూ వారితో కలసిమెలసి బతకడం నేర్చుకోవాలి. నాకు వారంతా తెలుసు' అనే అహంభావం కాదు, 'వారందరికీ నేను తెలుసు' అనుకోవడంలోఎంతో సంతోషం ఉంటుంది. నిస్వార్థమైన ప్రేమ గల హృదయ కవాటాలు ఎప్పుడూ తెరుచుకునే ఉంటాయి. అసంఖ్యాక మిత్రుల్ని అవి ఆహ్వానిస్తాయి. నాలుగు మంచి మాటల వల్ల పోయేదేముంది– అహం తప్ప! బాధాతప్త హృదయానికి ఊరట కలిగించేది స్నేహస్పర్శ ఒక్కటే. అది ఆర్ద్రమైన సానుభూతికి స్పష్టమైన సంకేతం. అటువంటి విజయం సాధించినవారికి– ఒక్క అభినందన, మెచ్చుకోలు నిరంతర విజయ పరంపర కలిగిస్తాయి. సమస్తమూ శుభంగా సుఖంగా ఉండాలన్న అభిలాషను మన సనాతన ధర్మం ప్రస్ఫుటం చేస్తుంది. నలుదిశలా జ్ఞానకాంతులు ప్రసరించినప్పుడు, మనిషిలో ఆ తేజం ప్రతిఫలిస్తుంది. అటువంటి వికాసాన్నే అతడు ఆహ్వానించాలి. సానుకూల దృక్పథాన్ని అలవరచుకుంటే– మనసులో స్వార్థానికి, ద్వేషానికి తావు ఉండదు. కాలం ఇచ్చే అవకాశాల్ని అందిపుచ్చుకోవాలే తప్ప, సాటివారివి దోచుకోకూడదు. అదే విశ్వహిత కాంక్ష!శ్రీకృష్ణ పరమాత్మ గోవర్ధన గిరిని తన చిటికెన వేలితో ఎత్తి పట్టుకున్నప్పుడు, అక్కడి జనమంతా నిశ్చింతగా ఆ పర్వతం కిందకు వెళ్లి తలదాచుకున్నారు. అది తమమీద పడుతుందని అనుమానించినవారు బయటే ఉండిపోయి, ఇంద్రుడు సృష్టించిన రాళ్లవాన బారినపడ్డారు. కృష్ణభక్తులకు నమ్మకమే శ్రీరామరక్ష అయింది. విశ్వాసాన్ని మనిషి ఇతరుల నుంచి సాధించుకోగలగాలి.

# పంచాయితీలను బలోపేతం చేయాలి

## సర్పంచ్‌లను విశ్వాసంలోకి తీసుకోవాలి

## గ్రామాల్లో ఉపాధి పనులను జోడించాలి

హైదరాబాద్,మే20 (ప్రజామంటలు):

పంచాయితీరాజ్ చట్టాన్ని బలోపేతం చేసి, పంచాయితీ రాజ్ విధులను సర్పంచ్‌కు బదిలీ చేసి గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చూడాల్సిఉంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సమాంతర వ్యవస్థలను ఎత్తివేయాలి. కమిటీలు, వలంటీర్లతో సర్పంచ్‌ల బాధ్యత పూర్తి తగ్గి పోయింది, కులవృత్తులను,గ్రామాల్లో ఉపాధి అవకాశాలను పెంపొదిస్తే తప్ప మార్పు కానరాదని పలువురు ప్రముఖులు చెబుతున్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించారు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. పల్లెలో చేపడుతున్న ఏ కార్యక్రమం అయినా, అంతా అధికారుల పర్యవేక్షణలోనే సాగుతోంది. గ్రామాల్లో సర్పంచ్‌ల బాధ్యత నామమాత్రంగా ఉంటోంది. వారికి బాధ్యత అప్పగిస్తే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్ధంగా శిక్షించేలా చట్టం రూపొందించిన ప్రభుత్వం నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సి వస్తోంది. గ్రామాల్లో పన్నులు ఇతరత్రా రూపంలో వస్తున్న ఆదాయం సరిపోవడం లేదు. గ్రామాల్లో ఆర్థిక కార్యకలాపాలు పెరిగితే తప్ప నిధులు సమకూరవు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుద్ధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకుకోవాలన్న సర్కార్ నిర్ణయంతో గ్రామాల్లో పారిశుద్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు నాంది పలకాలి.

ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించాలని ఎప్పటినుంచో కోరుతున్నారు. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్ధ్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్ధ్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుద్ధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. ఈక్రమంలో అధికారులు పారిశుద్ధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవాలని కోరుతున్నారు. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించ వచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

ఉపాధి హామీ పథకంలో పారిశుద్ధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. దీనివల్ల ప్లలెలు పరిశుభ్రంగా మారతాయి.

పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామ పంచాయతీల్లో ఇదివరకే డంపింగ్ యార్డుల నిర్మాణ పనులను ఉపాధి కూలీలతో చేపడుతున్నారు. పంచాయతీ పారిశుద్ధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు. ఇంతకాలం వంద రోజుల పనులు చేపట్టని కూలీలకు ఏవిధంగా పని చూపించాలనే ఆలోచిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం వూరటనిస్తోంది. కూలీలకు ప్లలెల్లోనే పారిశుద్ధ్య పనులు చూపించవచ్చు. అలాగే చెరువుల్లో గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనులతో ఉపాధి కూలీలకు వంద రోజుల పనులు కల్పించవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

# శాసనసభ్యుని నివాళి

హనుమకొండ మే 20 (ప్రజా మంటలు):



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 45వ డివిజన్ తరాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ లీడర్ చంద్రు చిన్నమ్మ యెల్పుగొండ మరియమ్మ అనారోగ్యంతో మరణించగా ఆమె భౌతిక దేహానికి వర్ధన్నపేట శాసనసభ్యులు విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. 45 డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తరాలపల్లి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక చర్యలకు పాల్పడితే

# కఠిన శిక్షలు తప్పవు

**-వారాసిగూడ సీఐ సైదులు హెచ్చరిక**

సికింద్రాబాద్, మే 20 (ప్రజా మంటలు) :



ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని వారాసిగూడ ఇన్స్పెక్టర్ ఆర్. సైదులు హెచ్చరించారు. ఆయన సోమవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మద్యం, గంజాయి లాంటి వాటికి బానిసలుగా మారి, విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ఆయన యువకులకు సూచించారు. ఈ నెలలో ఇప్పటి వరకు ప్రజలకు ఇబ్బంది కలిగించడంతోపాటు పోలీసు విధులకు ఆటంకం కలిగించిన ఏడుగురిని గుర్తించి, వారిని రిమాండ్ చేసి జైలుకు పంపామని తెలిపారు. 70గా,70 దీ పోలీసు యాక్ట్, 186 %ఞజ% లాంటి ఈ-పెట్టి కేసులు పెడతామన్నారు. క్షణిక ఆవేశం, స్వల్ప కాలిక సుఖాల కోసం యువకులు పక్కదారి పట్టకూడదని, అలా చేస్తే వారి బంగారు భవిష్యత్తు దెబ్బతింటుందని పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కదలికలపై నిఘా పెట్టాలని,వారి బాగోగులను పట్టించుకోవాలని ఇన్స్పెక్టర్ సైదులు సూచించారు. యువకులు గంజాయి లాంటి మహమ్మారి అలవాట్లకు లోను కావద్దని, అలాంటి అలవాట్లు ఉంటే మానుకోవాలని కోరారు. తమకు ఎవరి కారణంగా అయినా ఇబ్బంది కలిగినట్లయితే ప్రజలు నేరుగా 100కు డయల్ చేసి తమకు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు

# సీనియర్ సిటిజన్స్ కు ఆరోగ్య సేవలు మెరుగు పరిచాలి




కాగజ్ నగర్ మే 20 (ప్రజా మంటలు) :

వయోధికులు, సీనియర్ సిటిజన్స్ ఆరోగ్య సేవలపై ప్రభుత్వం సానుకూలంగా ఉన్నా, నిర్వాహకుల నిర్లక్ష్యంతో వారు చాలా అవస్థలు పడుతున్నారని, లేవలేని, నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధుల , దివ్యాంగుల కొరకు సంచార వైద్య వాహనాల ద్వారా ఆరోగ్య సేవలు అందించే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులున్నా పట్టించుకొనే నాధుడు లేడని, నేడు కాఘజునగరు లోని వారి ఆఫీసు లో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయాన్ని సంబందిత రాష్ట్ర ఉన్నతాధికారులకు, జిల్లా అధికారులకు వినతి పత్రాలు సమర్పించినట్లు తెలిపారు, ఇకనైనా శ్రద్ధ తీసుకుని వయోధికులకు మెరుగైన సేవలందించాలని కోరారు, ఈసందర్భంగా నాయకులు నారాయణ, కలికోట రమణయ్య, యెల్లాగౌడ్, మార్త ఉపేందర్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# కొండగట్టు అంజన్న జయంతి ఉత్సవాల గోడ ప్రతిని ఆవిష్కరించిన కలెక్టర్

**జగిత్యాల మే 20 (ప్రజా మంటలు) :**



కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి కార్యక్రమాలు ఈనెల 30 వ తేదీ నుండి వచ్చే నెల 1 వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా క్షేత్ర సంప్రదాయ సారముగా హెూమ, పూజ, అర్చనాది సేవలతో పాటు ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడునని తెలిపారు. ఈ సందర్భంగా జయంతోత్సవము ఆహ్వాన ప్రతులను, పోస్టర్ ను కలెక్టర్ సోమవారం రోజున తన ఛాంబర్ లో ఆవిష్కరించారు. శ్రీ హనుమాన్ జయంతి రోజు వారి కార్యక్రమ వివరాలు :

29-05-2024 ( బుధవారం) సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు యగశాల శుద్ధి, పుణ్యాహవచనం, అఖండ దీపస్థాపన.

30-05-2024 (గురువారం) ఉదయం 6 గంటలకు యగశాల శుద్ధి, పుణ్యాహవచనం, అంకురార్పణ, అఖండ దీపస్థాపన, స్వస్తి వాచనము, రక్షాబంధనము, ఋత్విక్ వరణము, అరుణి మధనము, దేవతాహ్వానము, అగ్ని ప్రతిష్ట హవనము, అభిషేకములు, ధ్వజారోహణము, నవగ్రహ స్థాపన, పారాయణాలు నైవేద్యము, తీర్థ ప్రసాద వినియోగము. సాయంత్రం 5 గంటలకు హెూమము, మహా నైవేద్యము, మంత్ర పుష్పము, తీర్థ ప్రసాద వినియోగము, సాంస్కృతిక భక్తి కార్యక్రమాలు.

31-05-2024 (శుక్రవారం) ఉదయం 9 గంటలకు హెూమము, నవగ్రహ ఆరాధన, సుందరకాండ పారాయణము, అభిషేకము, సహస్రనామార్చన, మహానివేదన, మంత్రపుష్పము, తీర్థ ప్రసాద వినియోగము. సాయంత్రం 5 గంటలకు కుంకుమార్చన సహస్రనామార్చన (పుష్పాలతో), పారాయణాలు, హెూమము, మహానివేదన, తీర్థ ప్రసాద వినియోగము మరియు సాంస్కృతిక కార్యక్రమాలు.

01-06-2024 (శనివారం) ఉదయం 3 గంటలకు తిరుమంజనము మరియు ద్రావిడ ప్రబంధ పారాయణములు

ఉదయం 9 గంటలకు హవనము, శ్రీస్వామి వారికి పంచామృత క్షీరాభిషేకం, సహస్రనాగవల్లి అర్చన

ఉదయం 10 గంటలకు తులసి అర్చన హెూమము

మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు పూర్ణాహుతి, స్నపన తిరుమంజనము, ఊయల సేవ, మంత్ర పుష్పము, మహానివేదన, తీర్థ ప్రసాద వినియోగము, సామూహిక భజన.

సాయంత్రం 5 గంటలకు ఆరాధన

సాయంత్రం 5 గంటల 30 నిమిషాలకు సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం

సాయంత్రం 6 గంటల 30 నిమిషాలకు అమ్మవారి కుంకుమార్చన, ఓడిబియ్యము.

సాయంత్రం 7 గంటల 30 నిమిషాలకు సహస్ర దీపాలంకరణ

సాయంత్రం 9 గంటలకు గరుడ వాహన సేవ

సాయంతరం 3 గంటల 30 నిమిషాలకు కంకణోద్వాసన, మంత్రపుష్పము, మహదశీర్వాదము, సామూహిక భజన, తీర్థ ప్రసాద వినియోగం.

భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దివాకర, కలెక్టరేట్ ఏ. ఓ. హన్మంత రావు, కొండగట్టు ఆలయ ఈ. ఓ. చంద్ర శేఖర్, డిప్యూటీ ఈ . ఓ అంజయ్య పాల్గొన్నారు.

# గోపులాపూర్ జంట హత్య కేసులో నిందితుల అరెస్ట్

**జగిత్యాల డిఎస్పి రఘు చందర్ ప్రెస్ మీట్**


జగిత్యాల/గొల్లపల్లి మే 20 (ప్రజా మంటలు) :



గోపులాపూర్ గ్రామంలో ఈనెల 16 వ తేదీ రాత్రి జరిగం అగోడవల్లో ఇద్దరి మృతికి కారణమయిన నిందితులను అరెస్ట్ చేసినట్లు డిఎస్పి రఘు చందర్ పత్రికా సంవేశంలో తెలిపారు. ధర్మపురి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో డీ ఏస్పీ మాట్లాడుతూ, ఈనెల16 వ తేదీ అర్ధరాత్రి గోపులాపూర్ గ్రామానికి చెందిన బుర్ర నవీన్, జగిత్యాలకు చెందిన అతని స్నేహితులు జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం ఏ మనోజ్, చింతల శేషు, చొప్పరి అజయ్ అనే ఆరుగురు అదే గ్రామానికి చెందిన దీటి శ్రీనివాస్, అతని బాబాయ్ కొడుకు దీటి మహేష్ లను ఇంటి కొనుగోలు విషయంలో పాత గొడవలు మనసులో పెట్టుకొని ఇనుప పైపులు, కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేశారని తెలిపారు. ఇందులో శ్రీనివాస్ అక్కడే చనిపోగా, తీవ్రంగా గాయపడిన మహేష్ ఆసుపత్రిలో మరణించారని, దీనిపై బుగ్గారం పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ అక్క అటికేటి మమత ఫిర్యాదు మేరకు బుగ్గారం యస్ ఐ ఎం శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. కేసు దర్యాప్తు లో భాగంగా గోపులాపూర్ గ్రామంలో దీటి తార, ఆమె కుమారుడు శ్రీనివాస్ లు 2018 సంవత్సరంలో తార తన బంధువు నాగుల అంజయ్య, అతని కుమారుడు రాజేష్ వద్ద ఇప్పుడు వాళ్ళు ఉంటున్న ఇంటిని కొన్నారు.కానీ ఇదే ఇంటిని 2017 సంవత్సరంలో అంజయ్య తమకు అమ్మాడని తార ఇంటి పక్కనే ఉన్నటువంటి బుర్ర లక్ష్మి, ఆమె కొడుకులు నాగరాజు, నవీన్ లు కోర్టును ఆశ్రయించడం జరిగింది.2023 లో కోర్టు ఆ సివిల్ కేసును కొట్టివేసింది.అప్పటి నుండి ఆ రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉన్నాయి. మే 12, రోజు జగిత్యాల లో ఉంటున్న బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజ, నవీన్ లు ఎల్లమ్మ పట్నాల గురించి గోపులాపూర్ గ్రామంలోని తమ ఇంటికి వచ్చి ఉంటున్నారు. మే 16, రోజు రాత్రి వారి ఇంటి పక్కన ఉన్న దీటి తార, కొడుకు శ్రీనివాస్, దీటి మహేష్ లు దారిలో మంచం వేసుకొని తమకు అడ్డంగా పెట్టారని గొడవ జరిగింది. అట్టి గొడవ అనంతరం బుర్ర నవీన్ తమ ఇంటి పక్కన ఉన్న దీటి శ్రీనివాస్, అతనికి సహకరిస్తున్న దేటి మహేష్ లను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకొని అదే రోజు రాత్రి తమ స్నేహితులైన జికూరి పవన్, మొగిలిపాల రాజేందర్, బొమ్మల వెంకటేష్, నాచుపల్లి గంగరాజం (మనోజ్), చింతల శేషు, చొప్పరి అజయ్ లను జగిత్యాల నుండి పిలిపించుకొని వారికి తమ గొడవ విషయం చెప్పి ఎలాగైనా శ్రీనివాసును, మహేష్ ను చంపాలని ఉద్దేశంతో వారు ఇంటి వద్ద ఉన్నది చూసి పై వారందరూ ఆ ఇంటికి వెళ్లి ఇనుప రాడ్లు కర్రలతో దాడి చేసి విచక్షణారహితంగా కొట్టి చుట్టుపక్కల వారు రాగా అక్కడి నుండి తమ వాహనాల్లో పారిపోయారు. దీటి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, మహేష్ వరంగల్ ఎంజీఎం లో చికిత్స పొందుతూ చనిపోయాడు. సోమవారం బుగ్గారం ఎక్స్ రోడ్ లో వాహనాల తనిఖీ చేస్తుండగా పై నిందితులు తమ వాహనాలలో వెళుతుండగా పట్టుకొని వారి వద్ద నుండి హత్యకు ఉపయోగించిన ఇనుప పైపులు, కర్రలు, ఒక కారు,02 మోటార్ సైకిళ్లు,07 సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. గొడవకు కారణమైన బుర్ర లక్ష్మి, నాగరాజు, వెంకటమ్మ, పూజ లపై కూడా చట్టరీత్య చర్యలు తీసుకొంటామని డీఎస్పీ రఘు చందర్ తెలియజేశారు. ధర్మపురి సీఐ ఏ రాం నరసింహారెడ్డి,బుగ్గారం, ధర్మపురి, వెల్గటూరు, గొల్లపల్లి యస్ ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ - అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

**-జిల్లా సంక్షేమ అధికారి బి. వాణిశ్రీ**




**జగిత్యాల మే 20 (ప్రజా మంటలు) :**

జిల్లాలో వివిధ రంగాలలో ఆవిష్కరణ, సృజనాత్మకత, సామాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు, సంస్కృతి, సైన్స్, టెక్నాలజీ మరియు ఇతర రంగాల్లో ప్రతిభ చూపిన 6 నుండి 18 ఏళ్ళ బాలబాలికలకు 2024-25 యేడాది గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ జాతీయ అవార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్టు జిల్లా సంక్షేమ అధికారి బి. వాణిశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తులను 31 జూలై 2024 లోపు ఆన్ లైన్లో హ్ట్జు:/ఋఋతీ౦. ప్రశీజ.అఅ వెబ్ సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా మరిన్ని వివరాలకు బాల రక్షా భవన్, బచ్చన్ స్కూల్ ప్రక్కన కానీ లేదా జగిత్యాల జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం, రూమ్ నెంబర్ 7, కొత్త కలెక్టర్ కార్యలయం, జగిత్యాల నందు సంప్రదించగలరని ఇతర వివరాలకు 9885497287 నెంబర్ ను సంప్రదించాలన్నారు.

## అగ్నిపాత్ పథకం పరిచయంతో, క్లరికల్, టెక్నికల్ కేడర్లో ఉద్యోగ అవకాశాలు

**-జిల్లా యువజన మరియు క్రీడల అధికారి డా. కోరుకంటి రవి కుమార్**

**జగిత్యాల మే 20 (ప్రజామంటలు) :**



అగ్నిపాత్ పథకం పరిచయంతో, క్లరికల్/టెక్నికల్ కేడర్లో ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని క్రీడల అధికారి డా. కోరుకంటి రవి కుమార్ కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు 04 సంవత్సరాల సర్వీసుకు పరిమితం చేయబడింది. మరియు ఆ తర్వాత ఎంపికైన అభ్యర్థుల్లో 25% శాశ్వతం ప్రవేశం ఉంటుందని వింగ్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్, 12 ఎయిర్మెన్ ఎంపిక కేంద్రం తెలిపింది.ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిజిస్ట్రేషన్ ఆధారిత రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తోంది అగ్నివీర్ వాయు (సంగీతకారుడు) అవివాహిత భారతీయ పురుషుడు మరియు మహిళలు కాన్పూర్లోని 3 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్లో మరియు 7 ఎయిర్మెన్ సెలక్షన్ సెంటర్, బెంగళూరులో ఆడవారు దీనికి సంబంధించి ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ద్వారా అగ్నివీర్ వాయు (మ్యూజిషియన్) ఇంటెక్ 01/2025 రిక్రూట్మెంట్ కోసం జాబ్ నోటిఫికేషన్ జారీ చేయడము జరిగిందని ర్యాలీకి సంబంధించిన రిజిస్ట్రేషన్ 22 మేన ఉ.11.00 గంటలకు ప్రారంభమవుతుంది వెబ్ పోర్టల్లో 05 జూన్ రాత్రి 11.00 గంటలకు మూసివేయబడుతుంది https://agnipathvayn.cdac.in తాత్కాలిక అడ్మిట్ కార్డ్లో జారీ చేయబడిన నమోదిత అభ్యర్థులు మాత్రమే రిక్రూట్మెంట్ ర్యాలీలో హాజరు కావడానికి అనుమతించబడతారు. జిల్లా నుంచి ఎక్కువ మంది దరఖాస్తులు చేసుకోని ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఆరు నెలలకే కాంగ్రెస్‌పై అసంతృప్తి

**- ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడ్డది - ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఈటెల**

**ఖమ్మం,మే 20:** ఆరు నెల్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల్లో తీవ్ర నిరాశ ఏర్పడిందని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్ తెలిపారు. ప్రజల్లో ఇంటి అసహనం చూడలేదన్నారు. ఇచ్చిన హామీలను నిలుపుకోవడంలో కాంగ్రెస్ విఫలం అయ్యిందన్నారు. ఈనెల 27న ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని... బీజేపీ అభ్యర్థిగా 40 ఏళ్లుగా సిద్దాంతాన్ని నమ్ముకుని ఎత్తిన జెండా దింపని గుజ్జుల ప్రేమెందర్ రెడ్డిని ఎమ్మెల్సీ బరిలో నిలిపామని ఈటెల రాజేందర్ తెలిపారు. ఆర్టీసీ ఉద్యోగులను ఆనాడే ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించినా నేటికీ అమలు చేయకపోవడం పట్ల ఉద్యోగులు బాధతో ఉన్నారన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలలను పర్యవేక్షించిన ప్రత్యేక అధికారి

**జమ్మికుంట మే 20 (ప్రజా మంటలు) :**



జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆబాది జమ్మికుంటలో గల ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల బాలురు, ప్రాథమిక పాఠశాల బాలికలు మరియు ఆబాది ఎస్సీ కాలనీ పాఠశాలలను ప్రత్యేక అధికారి, జిల్లా జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ శ్రీ నవీన్ కుమార్ పర్యవేక్షించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పని తీరును పరిశీలించరని మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్పెషల్ అధికారి మాట్లాడుతూ ఏఈ గారితో మాట్లాడి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు అన్ని పనులను పూర్తిస్థాయి నాణ్యతతో పాఠశాలలు బాగుపడే విధంగా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా పని చేయాలని సూచించారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యను తప్పకుండా పెంచే ప్రయత్నం చేసి ఇట్టి పనులను మీరు కూడా ఎప్పటికప్పుడు పరిశీలిస్తు ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే మా దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ అర్బన్ పరిధిలో గల అన్ని పాఠశాలల్లో కరెంటు పనులు, టాయిలెట్ రిపేర్లు, నీటి వసతి ఏర్పాట్లు, మేజర్, మైనర్ రిపేర్లు జరుగుచున్నా యని తెలిపారు. ప్రతిరోజు వీటి యొక్క వివరాలను జిల్లాకు తెలపడం జరుగుతుంది అని అన్నారు. మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ వరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉన్నతాధికారులు ఇచ్చిన గైడెన్స్ ప్రకారం అన్నిటిని జాగ్రత్తగా పరిశీలన చేస్తూ పనులు చేపట్టడం జరుగు తుందని ఇచ్చిన గడువు కంటే ముందుగానే పూర్తి చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి %జీ%.పద్మ, పూర్ణచందర్, మనెమ్మ, మున్సిపల్ వర్క్ ఇన్స్పెక్టర్ ఆకాష్, సాయి, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మౌనిక, స్వరూప,షమీమ్ బేగం ,సీఆర్పీలు సురేష్ ,రవి, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# సిటీ శివారులో పోలీస్ మార్చురీ ఏర్పాటు చేయాలి

**- గాంధీ మార్చురీ దుర్వాసన సమస్యకు ఇదే రెమిడీ - సీఎం కు లేఖ రాసిన మాజీ మంత్రి మర్రి**

**సికింద్రాబాద్, మే 20 ( ప్రజామంటలు) :**



గాంధీ ఆసుపత్రి నుంచి వెలుబడుతున్న భరించలేని దుర్వాసనకు పరిష్కారం సిటీ శివారులో ప్రత్యేకంగా పోలీస్ మార్చురీ ఏర్పాటు చేయడమే నని మాజీ మంత్రి, రాష్ట్ర బీజేపీ నాయకులు మర్రి శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన స్థానిక బీజేపీ నేతలతో కలసి గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.రాజా రావును కలసి మార్చురీ సమస్యలపై చర్చించారు. మార్చురీ నుంచి వెలుబడుతున్న దుర్గంధంతో సమీపంలోని పద్మారావునగర్, అభినవ్ నగర్ కాలనీ వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారని సూపరింటెండెంట్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన సూపరింటెండెంట్ మాట్లాడుతూ...గాంధీ మార్చురీలో ఫ్రిడ్జు, ఏయిర్ కండీషన్ లకు, బాక్సులకు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. మార్చురీకి వచ్చే సాదారణ డెడ్ బాడీలతో సమస్య లేదన్నారు. గుర్తు తెలియని డెడ్ బాడీలతోనే అసలు సమస్య అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గుర్తు తెలియని డెడ్ బాడీలను వారి సంబంధీకులు గుర్తించేందుకు గాను కనీసం 3 రోజులు మార్చురీలో భద్రపరచాలని అన్నారు. దాంతో గుర్తు తెలియని డెడ్ బాడీలు కుళ్ళిపోయి, వాటి నుంచి దుర్వాసన వ్యాపిస్తుందన్నారు. సిటీ శివారులో గుర్తుతెలియని డెడ్ బాడీల కోసం ప్రత్యేకంగా పోలీస్ మార్చురీలను ఏర్పాటు చేస్తే ఈసమస్య ఇక్కడ ఉండబోదన్నారు. స్పందించిన మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి సిటీ శివారులో పోలీస్ మార్చురీ ఏర్పాటుకు ఈ రోజే ముఖ్యమంత్రి కి లేఖ రాస్తానని తెలిపారు. ఈవిషయమై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే, ఆందోళన నిర్వహిస్తామన్నారు. బీజేపీ నాయకులు చంద్రపాల్ రెడ్డి, హరినాథ్, శీలం శివలింగం, గుంటి సత్యనారాయణ, రాజీవ్ దేశ్పాండే, కిరీటా, సగత్ వాళ్ వంశీ, గోపి, పిట్ల శ్రీనివాస్, సురేశ్, పార్థీ పరమేశ్, కిరణ్, వంశీ కిషోర్, శంకర్ పాల్గొన్నారు.

## బిబికే క్రికెట్ కప్ విజేత భీంరాజ్ పల్లి ఫ్రెండ్లీ మ్యాచ్

**విన్నర్ గా నిలిచిన కంది మహేష్ టీం**

**రన్నర్‌గా నిలిచిన గణపతి టీమ్**

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ కంది మహేష్**




**గొల్లపల్లి మే 20 (ప్రజా మంటలు) :** మండలంలోని భీమ్రాజు పల్లి గ్రామంలో భీమ్రాజుపల్లి బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంటు( బి బి కే) మూడవ రోజు సోమవారం నిర్వాకులు బొమ్మన కుమార్ ప్రారంభించారు.కీ:శే : కంది లక్ష్మీ నరసమ్మ, నారాయణ, బొమ్మన వెంకమ్మ, బుచ్చయ్య జ్ఞాపకార్థంగా క్రికెట్ టోర్నమెంటు బొమ్మన కుమార్ నిర్వహించారు. మూడు రోజులపాటు సాగిన ఆటల్లో భీమరాజు పల్లి,లక్ష్మీపూర్ దమ్మన్నపేట జట్లు విన్నర్, రన్నర్, మెన్ అఫ్ ది మ్యాచ్ ట్రోపీలు గెలుపొందారు. అలాగే సోమవారం భీమ్ రాజు పల్లి లో ఆడిన ఫ్రెండ్లి మ్యాచ్ టీం లో కంది మహేష్,తోగటి గణపతి, కళ్లెం చందు టీమ్ క్రికెట్ ఆడారు.ఈ ఆటల్లో విన్నర్ గా కంది మహేష్ టీం, రన్నర్ గా తోగటి గణపతి టీం, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ గా కంది మహేష్ గెలుపొందారు. విన్నర్ గా నిలిచిన కంది మహేష్ టీంకు ట్రోఫీతో పాటు రూ.4వేలు ప్రైజ్ మనీ, రోనాల్ గా నిలిచిన గణపతి టీంకు రూ.2వేలు ప్రైజ్ మనీ బొమ్మన కుమార్ క్రికెట్ టోర్నమెంట్( బి బి కే ) కప్పు ట్రోపీని స్పాన్సర్ బొమ్మన కుమార్, ముక్తామని, నరేందర్ చేతుల మీదుగా విజేతలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో రేవల్లి లింగయ్య, బొమ్మన నరేందర్, బొమ్మన వెంకటేశం, కంది స్వామి, సింగారపు లచ్చయ్య,మహేష్, సాగర్, ఆర్ ఆర్ డి డిజిటల్ రేవెల్ల రమేష్, సామల రవి,కంది వెంకటేశం, కంది సత్యనారాయణ, దూస శ్రీనివాస్, అల్లాటి నరసయ్య, చింతల రవీందర్ దితరులు పాల్గొన్నారు.

## దేశంలో ఎక్కడ చూసినా మోడీ వేవ్

### ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో కొండ

**న్యూఢిల్లీ,మే 20:** ప్రస్తుతం తెలంగాణలో ఎంపీ ఎన్నికలు ముగిసినందున బీజేపీ, కాంగ్రెస్ నేతలంతా ఇతర రాష్ట్రాలకు వెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నారు. తమ పార్టీ అధినేతల తరుపున పెద్ద ఎత్తున ప్రచారంలో పాల్గొంటున్నారు. ప్రస్తుతం బీజేపీ నేత, మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఢిల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నేడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉత్తర భారత దేశంలోనే కాదు దక్షిణ భారత దేశంలోనూ ప్రధాని మోదీ వేవ్ కనిపిస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఇప్పుడు మోదీ వేవ్ కనిపిస్తోందని.. మోదీ కోసం ఓటు వేస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో బీజేపీపై దుష్ప్రచారం చేసిందన్నారు. లిక్కర్ స్కాం, కవిత అరెస్టులపై కాంగ్రెస్ తెలంగాణలో ఒకలా మాట్లాడిందని కొండా విశ్వేశ్వరరెడ్డి తెలిపారు. ఢిల్లీలో మాత్రం ఆమ్ ఆద్మీ పార్టీకి కాంగ్రెస్ సపోర్ట్ చేస్తోందని తెలిపారు. లిక్కర్ స్కాం విషయంలో కాంగ్రెస్ తెలంగాణలో ఒకలా... ఢిల్లీలో ఒకలా మాట్లాడుతోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కన్ఫ్యూజ్ పార్టీ అని కొండా విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు.

## లోయలో పడ్డ వ్యాన్

### 18మంది కూలీల దుర్మరణం

**రాయపూర్,మే 20:** ఛత్తీస్‌గఢ్ లోని కవార్థా జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న పికప్ వాహనం బోల్తాపడి 18 మంది దుర్మరణం పాలయ్యారు. మరో 10 మంది గాయపడ్డారు. సోమవారం తెల్లవారుజామున ఈ ఘటన చోటుచేసుకుంది. అతివేగం కారణంగా వాహనం అదుపు తల్లి బోల్తాపడినట్టు ప్రాథమిక విచారణలో తెలిసింది. స్థానిక అధికారులు ఘటనా స్థలానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రులకు తరలించారు. పికప్ వాహనం బోల్తాపడి భారీ దుర్ఘటన చేటుచేసుకోవడంపై రాష్ట్ర ప్రభుత్వం దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేసింది. బాధితులకు తక్షణ సాయం అందిస్తామని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు ఉపముఖ్యమంత్రి అరుణ్ సావో ఒక ట్వీట్‌లో సంతాపం తెలిపారు. అడువుల్లో తేయాకు సేకరించి ఇంటికి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్టు తెలిసిందని చెప్పారు. ఈ ప్రమాదంలో 15 మంది మరణించగా, 10 మంది గాయపడినట్టు కబీర్‌ధామ్ పోలీస్ సూపరిటెండెంట్ డాక్టర్ అభిషేక్ పల్లవ్ ధ్రువీకరించారు.

## అధిక వడ్డీ ఆశతో శ్రీ ప్రియాంక దోపడి

### 200 కోట్లు వసూసి ఉడాయించిన సంస్థ

### పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

**హైదరాబాద్,మే 20:** అధిక వడ్డీ ఆశ చూపి రూ.200 కోట్లతో ఉడాయించిన ఘటన హైదరాబాద్ లోని అబిడ్స్‌లో జరిగింది. అబిడ్స్ లోని శ్రీ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ డిపాజిట్ ల రూపంలో డబ్బులు తీసుకొని అధిక వడ్డీలు ఇస్తామని నమ్మబలికి 517 మంది దగ్గరి నుంచి దాదాపు రూ.200 కోట్లు వసూలు చేసి జెండా ఎత్తేసింది. దీంతో బాధితులు బషీర్ బాగ్ లోని హైదరాబాద్ సీసీఎస్ పోలీసు స్టేషన్ ముందు ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అబిడ్స్ లోని తెలంగాణ స్టేట్ కోఆపరేటివ్ బ్యాంక్ లో జనరల్ మేనేజర్ గా పనిచేస్తున్న నిమ్మగడ్డ వాని బాల,తన భర్త మేక నేతాజీ, కొడుకు మేక శ్రీహర్షలు తమని మోసం చేసారని ఫిర్యాదులో తెలిపారు. బ్యాంక్ లో డిపాజిట్ చేయడానికి వచ్చే వినియోగదారులను ఆకర్షించి వారికి అధిక వడ్డీ ఆశచూపి అదే బ్యాంక్ సమీపంలోని తన భర్త ఆఫీస్ ప్రియాంక ఎంటర్ ప్రైజెస్ లో నిమ్మగడ్డ వానిబాల డిపాజిట్ చేయించుకున్నట్లు ఆరోపించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ధర్మపురి నరసింహునికి అన్నకూటోత్సవం

ధర్మపురి క్షేత్రస్థ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో నిర్వహిస్తున్న స్వామివారి నవ రాత్రి ఉత్సవాలలో భాగంగా సోమ వారం ప్రధానాలయమైన లక్ష్మీ సమేత యోగానంద నరసింహాలయంలో అన్నకూటోత్సవ కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో నిర్వహించారు. స్వామి వారి గర్భాలయాన ఎదురుగా కూటం అన్నం ఉంచి, ఆరగింపు జరిపితే, స్వామి వారు సకల ప్రాణులకు ఆహారం ప్రసాదిస్తారని ఆగమ శాస్త్రానుసారం ఏడాది కోమారు నవరాత్రి దినాలలో జరిపే ఈ ఆరుదైన కార్యక్రమం సందర్భంగా ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య చొరవతో, దేవస్థానంలో ప్రత్యేకించి తయారు చేయించిన అన్న నివేదనలను అర్చకులు శ్రమకోర్చి గంపలలో తెచ్చి, ప్రధానాలయంలో స్వామి సన్నిధిన అన్న కూటం ఏర్పాటు చేసి, వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నివేదించారు. అనంతరం భక్తులకు ప్రసాదాల రూపంలో నైవేద్యాలను అందజేశారు. ఏసీ ఈఓ శ్రీనివాస్, సూపరింటెండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు, వేద పండితులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

**ఘనంగా లక్ష తులసి పూజ**

దేవస్థానంలో నిర్వహిస్తున్న నరసింహ గర్భ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శ్రీయోగానంద లక్ష్మీ నరసింహ స్వామికి సోమ వారం లక్ష తులసీదళ అర్చనలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం ఏసీ,ఇఓ శ్రీనివాస్ సంకటాల నిర్వహణలో, ఆస్థాన వేద పండితులు రమేశ శర్మ, ముత్యాల శర్మ, ఉప ప్రధానార్చకులు నేరేళ్ళ శ్రీనివాసాచార్య, ముఖ్య అర్చకులు నంబి శ్రీనివాసాచార్య, రమణాచార్య, వంశీ, కిరణ్ అర్చకులు, ఆర్చక పురోహితులు బొజ్జా సంతోష్ శర్మ సంపత్ కుమార్ శర్మ, రాజగోపాల్ శర్మ, సిబ్బంది ఆధ్వర్యంలో అష్టోత్తర శత (108) పుష్పార్చన కార్యక్రమాన్ని విధివిధాన సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. అశేష భక్తజనం పాల్గొన్నారు.

**నరసింహ జయంతికి విస్తృత ఏర్పాట్లు**





ప్రాచీన క్షేత్రమై, పలు ప్రత్యేక ప్రాధాన్యతలను సంతరించుకున్న వివిధ దేవాలయాల సముదాయంతో విరాజిల్లుతున్న ధర్మపురి క్షేత్రంలోని ప్రధానాలయాలైన శ్రీయోగానంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ ఆలయాలలో మే 21వ తేదీ మంగళ వారం నరసింహ నవరాత్రి ఉత్సవ వేడుకలలో చివరి ఘట్ట మైన నరసింహ జయంతి ఉత్సవాన్ని ఘనంగా జరి పేందుకు ఏర్పాటు చేస్తున్నారు. "ఉగ్రం వీరం మహా విష్ణుం జ్వలంతం సర్వతో ముఖంబీ నృసింహం భీషణం భద్రం మృత్యుమృత్యుం నమామ్యహం" అనే మంత్రంతో నరసింహ స్వామిని పూజిస్తే శత్రు జయం కలుగుతుంది. పగలు రాత్రి కాని సంధ్యా సమయాన, నరుడు జంతువు కాని రూపంతో, భూమ్యాకాశాలు కాని తొడలపై, సజీవము నిర్జీవమూ కాని చేతి గోళ్ళతో, హిరణ్యకశిపుని చీల్చి భక్తజన రక్షకుడై, సుదర్శన, శంఖ, చక్ర, ఖడ్గ, అంకుశ, పాశు, పరశు, ముసల, కులిశ, పద్మాదులను కలిగి గదాధరుడై ప్రకాశించిన ఉగ్రనారసింహ అవతార తత్వం మిగతా అవతారాలకు భిన్నమైన అవతారం. ఉగ్ర, యోగ నారసింహ స్వాములుగల ధర్మపురి దేవస్థానంలో నరసింహ నవరాత్రి ఉత్సవాల చివరి రోజైన జయంతి పర్వ దినాన సాంప్రదాయ పద్ధతిలోప్రత్యేక జన్మదిన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. 'వృషభే స్వాతి నక్షత్రే చతుర్దశ్యాం శుభదినే, సంధ్యా కాలే నిశాయుక్తే సంభోధ్భూతం నృకేసరి'బీ వైశాఖ శుక్లపక్ష చతుర్దశి స్వాతి నక్షత్ర ప్రదోషకాలంలో నరసింహుడు అవతరించాడు. ముఖ్యంగా నరసింహ జన్మ తిథి త్రయోదశి, జన్మ నక్షత్రం స్వాతి కలిసి వస్తున్న అపురూప దినాన నరసింహ జయంతి ఉత్సవంలో భాగంగా ఉదయాత్పూర్వం నుండి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు, పంచోపనిషత్ యుక్త పూజలు, సంభోధ్భవకాల విశేష పూజలు, దీపోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. దేవస్థానం ఏసీ ఈఓ శ్రీనివాస్ సంకటాల, అర్చకులు, ఆస్థాన వేదపండితులు బొజ్జా రమేశశర్మ ఆచార్యత్వంలో విశేష కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లలో నిమగ్నమైయు న్నారు. నరసింహ జయంతి రోజున అభిషేకం, సంభోత్సవ పూజలు చేయించ దలచిన భక్తులు 516 రూపాయలు స్వయాన, డిడి, స్వయంగానైనా చెల్లించి, గోత్రనామాలు, చిరునామాలను తెలిపితే పూజలు వారిపేరున జరిపించి, ప్రసాదాదులు పోస్టు ద్వారా పంపగలమని ఈఓ శ్రీనివాస్ తెలిపారు. అలాగే నిత్యాన్నదాన పథకానికి సంబంధించి విరాళాలు సమర్పించ దలచిన భక్తులకు, దాతలకు 80 (జి) కింద ఆదాయ పన్ను మినహాయింపు సౌకర్యం ఉందని శ్రీనివాస్ వివరించారు.

## విఆర్ఏ ల సర్దుబాటు కోసం తెచ్చిన జిఓ సవరణ చేయాలి

### పూర్వ విఆర్ఏ ల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్సీ కి వినతి

**జగిత్యాల మే 20 (ప్రజా మంటలు) :** గత ప్రభుత్వం విఆర్ఏ ల సర్దుబాటు కోసం ఇచ్చిన జి ఓ 81,85,98 ద్వారా 55 సంవత్సరాల వయస్సు పై బడి 61 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న 2500 మంది పూర్వ విఆర్ఏ లకు అన్యాయం జరిగిందని,దీన్ని సవరణ చేసి మ సమస్యలు పరిష్కరించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు. ఈమేరకు సోమవారం పూర్వ విఆర్ ఏ లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఇందిరా భవన్ లో కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఒక్క నెల జీతం తీసుకోకుండానే, ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా ఇప్పటికే రాష్ట్రం లో దాదాపు 500 మంది రిటర్మెంట్ అయి రోడ్డున పడ్డారని ,మరి కొద్ది రోజుల్లో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా వందల మంది రిటర్మెంట్ అయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని వాపోయారు. ఎక్కువ మంది అందరూ దళితులే ఉన్నారని అందులో, 55 నుండి 61 పూర్వ విఆర్ఏల్లో చాలా మంది తీవ్ర అనారోగ్య సమస్యల తో బాధ పడుతున్న మెడికల్ ఇన్వాలిడేషన్ పెట్టుకొనే అవకాశం లేక ఇతర ఆర్థిక వనరులు లేక ఆర్థిక ఇబ్బందుల్లో



తిన్నాడనికి తిండి లేకుండా రోడ్డున పడ్డామని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువ చ్చారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల జరిగిన అన్యాయన్నీ నేటి ప్రజా ప్రభుత్వం లో ఇట్టి సమస్య పై మరో సారి ఆలోచన చేసి జిఓ 81 ను సవరణ చేసి కొత్త జిఓ తెచ్చి 55 ఏళ్ల వయస్సు పై బడి 61 ఏళ్ల వయస్సులోపు ఉన్న వారి స్థానంలో వారసులకు వారి స్థానంలో ఉద్యోగం వచ్చే విధంగా అవకాశం కల్పించాలని విన్నవించా రు.సాను కూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ 55 నుండి 61 వయస్సు గల పూర్వ విఆర్ ఏ లకు అన్యాయం జరిగిందన్నారు. ప్రమోషన్ పొంది ఒక్క నెల జీతం తీసుకోకుండా ,వి ఆర్ ఎస్ గా 30 ఏళ్ళు పని చేసిన అనుభవం ఉన్న ప్రమోషన్ పొం దరనే కారణంతో ఎలాంటి ఆర్థిక ప్రయోజనం లేకుండా రిటర్మెంట్ అవడం చాల బాధాకరమని పేర్కొన్నారు. పూర్వ విఆర్ఏల సమస్య లను పరిష్కరించడా నికి ప్రభుత్వం ఐఏఎస్ ల తో కూడిన కమిటీ నియమించిందని ఆ కమిటీ నిర్ణయం ప్రకారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరో సారి ఇట్టి సమస్య ను సీఎం దృష్టికి తీసుకవెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తానని జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

## ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షల సమన్వయ సమావేశం




**జగిత్యాల మే 20 (ప్రజా మంటలు) :** ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి సమన్వయ సమావేశము జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అధ్యక్షతన జిల్లాలోని లైన్ డిపార్ట్మెంట్స్ మరియు జిల్లా పరీక్షల కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ పరీక్షలు జిల్లాలో మే 24 నుండి జూన్ 1వ తారీకు మధ్యన జరగనున్నాయి ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయము 9 గంటల నుండి 12 గంటల వరకు మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు మద్యాహ్నము 2 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల 30 నిమిషాల వరకు జిల్లాలో 19 పరీక్షా కేంద్రాల్లో జరగనున్నాయి.ఈ సమావేశంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేయాలని లైన్ డిపార్ట్మెంట్ కు ఆదేశాలు జారీ చేశారు. ఐదు నిమిషాల లేటు నిబంధన అమల్లో ఉంది కావున ప్రథమ సంవత్సర విద్యార్థులు ఉదయము ఎనిమిది గంటల 15 నిమిషాల వరకు, మధ్యాహ్నము ద్వితీయ సంవత్సర విద్యార్థులు 1.45 నిమిషాలకు పరీక్షా కేంద్రాన్ని చేరడానికి సకాలంలో ఆర్టీసీ బస్సులు సుదూర ప్రాంతాల నుంచి నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేటట్టుగా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. వైద్యశాఖ సిబ్బందిని పరీక్ష ప్రారంభానికి అరగంట ముందుగానే ప్రాథమిక చికిత్సకు అవసరమయ్యే మందులను తమ సిబ్బంది ద్వారా అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ మరియు పరీక్షల కన్వీనర్ బి నారాయణ, డి ఎం అండ్ హెచ్ ఓ శ్రీ పి శ్రీధర్ మొదలైన వారు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు గేదె మృతి

**వికారాబాద్,మే 20:** కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం తిమ్మారెడ్డిపల్లి అనుసంధాన గ్రామమైన బంగ్లా తాండ కు చెందిన లక్ష్మీనాయక్ తండ్రి తిమ్మనాయక్ అనే రైతు గేదె సోమవారం మధ్యాహ్నం మూడు గంటలకు ఉరుము మెరుపులతోపాటు వర్షం రావడంతో పిడుగుపాటుకు గేదె మృతి చెందింది. ఈ సందర్భంగా రైతు బోరున విలిపిస్తూ లక్ష రూపాయలు అప్పుచేసి తెచ్చుకున్నానని ఇప్పుడు ఆపు ఎలా తీర్చాలో తోచడం లేదని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంత మయ్యారు. పరిస్థితిలో ఉన్న మాకు పిడుగుపాటుకు ఎలా బతకాలో అర్థం కాని స్థితిలో ఉన్నామని బోరున విలపించాడు.

## కిర్గిజ్‌స్థాన్‌లోని విద్యార్థులను రప్పించండి

### ఎక్స్ వేదికగా హరీష్ రావు వినతి

**హైదరాబాద్,మే 20:** కిర్గిజ్‌స్థాన్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు కోరారు. అక్కడి వారిని క్షేమంగా రప్పించాలని అన్నారు. కిర్గిజ్‌స్థాన్ దేశంలో భారత్, పాకిస్తానీ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని అక్కడి స్థానికులు దాడులకు తెగబడుతున్నారు. రాజధాని బిష్కెక్‌లో గత రెండు రోజులుగా స్థానికులు, విదేశీ విద్యార్థులకు మధ్య ఘర్షణలు తలెత్తుతున్నాయి. అక్కడ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా చాలా మంది ఉన్నారు. తెలంగాణలోని విద్యార్థులు కూడా చదువుతున్నారు. అక్కడ ఉన్న పరిస్థితులపై ట్విట్టర్(ఎక్స్) వేదికగా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఓ ట్వీట్ చేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లోని భారతీయ విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని జగుతున్న హింసాత్మక సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. హింసలో పలువురు భారతీయ విద్యార్థులు గాయపడ్డారు. భారతీయ విద్యార్థులతోపాటు వివిధ దేశాల విద్యార్థులపై స్థానికులు దాడులు చేయడంతో పరిస్థితి దిగజారింది. కిర్గిజ్‌లోని తెలంగాణ విద్యార్థుల భద్రత కోసం వెంటనే పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయాన్ని, భారత ప్రభుత్వ అధికారులను గౌరవనీయులైన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్‌ని, బిష్కెక్‌లోని భారత రాయబార కార్యాలయాన్ని కోరుతున్నాను. ఈ సంక్షోభాన్ని గ్గటెక్కడానికి, విద్యార్థుల భద్రతపై వారి కుటుంబాలకు భరోసా ఇవ్వడానికి దౌత్యపరంగా పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## 'కౌంటింగ్ లో హింసాత్మక ఘటనలకు ఛాన్స్

### ఎన్నికల సంఘానికి ఇంటెలిజెన్స్ నివేదిక

**అమరావతి,మే 20:** ఏపీలో ఎన్నికల కౌంటింగ్ తేదీ దగ్గర పడుతున్న వేళ.. ఎన్నికల సంఘానికి ఇంటెలిజెన్స్ నివేదిక తాజాగా ఇచ్చింది. కౌంటింగ్ కు ముందు తర్వాత కాకినాడ సిటీ , పిఠాపురం నియోజకవర్గాల్లో అల్లర్లు జరిగే ఛాన్స్ ఉందని అప్రమత్తం చేసింది. ఆయా నియోజకవర్గాల్లోని ఏటిమొగ, దుమ్ములపేట, రామకృష్ణారావు పేటతో సహ పలు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించింది. దీంతో ఎన్నికల సంఘం ఆ ప్రాంతాలపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. ÷ూష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న చర్చ ఓ పక్క తీవ్రంగా జరుగుతుంటే.. మరో పక్క పిఠాపురంలో ఎవరు గెలుస్తారు..? అన్న ఆసక్తి మాత్రం అందరిలోనూ తీవ్రంగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది.. దీనికి ప్రధాన కారణం పవర్ స్టార్ పవన్ కల్యాణ్ ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయడం ఓ కారణం అయితే పవన్ కల్యాణ్‌ను ఓడిస్తా... ఓడించక పోతే నా పేరు మార్చుకుంటానని శపథం ముద్రగడ పద్మనాభం సవాలుతో మరో ఉత్కంఠ పరిస్థితి నెలకొంది.

# ఇక మరింత బిజీగా నటి రష్మిక


## వరుస సినిమాలతో దూసుకుపోతున్న కన్నడ బ్యూటీ



ప్రస్తుతం రష్మిక మందన్నా క్రేజ్ ని మ్యాచ్ చేయడం చాలా కష్టం. మిగతా హీరోయిన్స్ ఆమె దరిదాపుల్లో కూడా లేరు. ఒకటి కాదు రెండు కాదు.. ఆమె చేతిలో ప్రస్తుతం తొమ్మిది క్రేజీ సినిమాలు ఉన్నాయి. అందులో టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్ ఇలా ప్రతీ ఇండస్ట్రీలో సినిమాలు చేస్తూ మిగతా హీరోయిన్స్ కి గట్టి పోటీని ఇస్తోంది. రష్మిక చేస్తున్న మోస్ట్ వాంటెడ్ సినిమాల్లో పుష్ప ఒకటి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా చేస్తున్న ఈ సినిమాను స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కిస్తున్నాడు. భారీ అంచనాలు ఉన్న ఈ సినిమా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా తరువాత ధనుష్ ప్రధాన ప్రాత్రలో వస్తున్న కుబేర సినిమాలో నటిస్తోంది. తెలుగు దర్శకుడు శేఖర్ కమ్ముల తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో కింగ్ నాగార్జున కూడా కీ రోల్ చేస్తున్నారు. పాన్ ఇండియా లెవల్లో వస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రౌడీ హీరో విజయ్ దేవరకొండతో కూడా మరో సినిమా చేస్తోంది. దిల్ రాజు నిర్మాణంలో రవి కిరణ్ కోలా తెరకెక్కిస్తున్న ఈ సినిమా ఇటీవలే లాంఛనంగా మొదలయింది. చిలసౌ ఫేమ్ దర్శకుడు రాహుల్ రవీంద్ర తెరకెక్కిస్తున్న ది గర్ల్ ఫ్రెండ్ సినిమా చేస్తుంది రష్మిక. గీత ఆర్ట్స్ నిర్మిస్తున్న ఈ సినిమా కూడా పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతోంది. తమిళ దర్శకుడు సిబి చక్రవర్తి నేచురల్ స్టార్ నానితో ఓ సినిమా చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాలో కూడా హీరోయిన్ గా రష్మికను ఫిక్స్ చేశారని సమాచారం. ఇక తమిళ్ విషయానికి వస్తే అక్కడ కూడా వరుస సినిమాలు చేస్తోంది రష్మిక.. అక్కడ ముందుగా సూర్య హీరోగా స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా మూవీలో హీరోయిన్ గా రష్మిక నటిస్తోందట. దీనిపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుంది. ఇక శివ కార్తికేయన్ హీరోగా దర్శకుడు ఏఆర్ మురుగదాస్ చేస్తున్న సినిమాలో కూడా రశ్మికనే హీరోయిన్. ఇక హిందీలో కూడా రష్మిక బంపర్ ఆఫర్ కొట్టేసింది. ఇప్పటికే ఆమె హిందీలో చవా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా తరువాత బాలీవుడ్ స్టార్ సల్మాన్ ఖాన్ తో సినిమా చేసే అవకాశం దక్కించుకుంది రష్మిక. సల్మాన్ ఖాన్ హీరోగా తమిళ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ సికిందర్ అనే పాన్ ఇండియా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే అధికారికంగా మొదలైన ఈ సినిమాలో రశ్మికను ÷నైల్ చేశారట టీమ్. ఇలా వరుసగా సినిమాలు చేస్తూ.. మిగతా హీరోయిన్స్ టచ్ చేయలేని రేంజ్ లో ఉంది రష్మిక.

# ఎనిమిదేళ్ల తరవాత దర్శనం

## మిరాయి సినిమాతో మంచు మనోజ్




సుమారు ఎనిమిది సంవత్సరాల విరామం తరువాత మంచు మనోజ్ వెండితెరపై కనిపించనున్నారు. అదే విషయాన్ని మనోజ్ తన పుట్టినరోజైన మే 20పురస్కరించుకున తన అభిమానులతో పంచుకున్నారు. ఈ సందర్భంగా 'మిరాయి' సినిమా నుండి మనోజ్ పాత్ర చిత్రాన్ని ఈరోజు విడుదల చేశారు. కార్తిక్ ఘట్టమనేని దర్శకుడు, తేజ సజ్జ ప్రధాన పాత్ర పోషిస్తున్న, ఈ సినిమాని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తోంది. ఈ సందర్భంగా మంచు మనోజ్ తన అభిమానులను ఉద్దేశించి ఒక భావోద్వేగ మాటలు చెప్పారు.సుమారు ఎనిమిది సంవత్సరాలు అయింది, నేను సినిమాలు చేసి. 'ఎందుకంటే నాకు మెయిన్ అమ్మ అంటే సినిమా, మీరందరూ నాపై ఇంత ప్రేమ చూపిస్తున్నారు అంటే అది సినిమా వల్లే కదా. అందుకే నేను సినిమా చెయ్యాలి అనుకొని గత మూడు నాలుగు సంవత్సరాల నుండి కథలు వింటూ వస్తున్నాను. నాకు ఏదైనా కొత్తగా చెయ్యాలి, ఏది చేసినా మనస్ఫూర్తిగా చెయ్యాలి, సినిమా కేవలం డబ్బు కోసం మాత్రమే కాదు, నాకు సినిమా నచ్చి, కథ నచ్చి చెయ్యాలని అలా వెతుక్కుంటూ వెళ్లాను,' అని చెప్పారు మనోజ్.'నేను సినిమాలు మళ్ళీ చేద్దాం అనుకున్న సమయంలో ఎన్నో కథలు వచ్చాయి, వింటూ వున్నాను. అందులో కొన్ని నచ్చాయి కానీ అవి ఏవో కారణాలతో కుదరలేదు, నాకు కొన్ని నచ్చలేదు, నిరాశ పడ్డాను, వేచి చూసాను, ఓపిక అంటే ఏంటో తెలుసుకున్నాను, అప్పుడు ఓపిక విలువ ఏంటో కూడా తెలుసుకున్నాను,' అని చెప్పారు మనోజ్. ఆ సమయంలో దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని గారు వచ్చారు, అలాగే తేజ సజ్జ కి కూడా థాంక్స్ చెప్పాలి, ఎందుకంటే అతనే ఈ కథని నా దగ్గరకి పంపి ఒక్కసారి విను అని చెప్పాడు. నువ్వు నేను కలిసి చెయ్యాలి, స్క్రిప్ట్ వినాలి అని చెప్పారు తేజ సజ్జ. ఇది అదిరిపోయే స్క్రిప్ట్, రెండు భాగాలుగా వస్తుంది, పార్టు వన్, పార్టు 2 లలో వస్తుంది, మొదటి పార్టు ఏప్రిల్ 18, 2025లో విడుదలవుతుంది, ఇంతకంటే ఈ సినిమా గురించి నేను ఎక్కువ చెప్పకూడదు, అని తన గురించి చెప్పారు మనోజ్. జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు కూడా ఇవాళే.. అందుకే తన మిత్రుడు తారక్ కి పుట్టినరోజు శుభాకాంక్షురాలు తెలిపారు మనోజ్. 'దేవర లో పాట విడుదలైంది, అదిరిపోయింది. నువ్వు ఎక్కడున్నా చల్లగా హాయిగా వుంది బాబాయ్', అని జూనియర్ ఎన్టీఆర్ కి శుభాకాంక్షలు చెప్పారు మనోజ్. అలాగే ఈరోజు 'కన్నప్ప' టీము కూడా టీజర్ లాంచ్ చేస్తున్నారని, తన అన్న విష్ణుకి, టీముకి విషెస్ తెలియచేసారు మనోజ్. సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి పుట్టినరోజు కూడా ఈరోజే, ఆయన్ని మిస్ అవుతున్నాం, అతని దీవెనలు ఉండాలి మనకి అని తన మాటలను ముగించారు మనోజ్.

# ఎన్టీఆర్-నీల్ మూవీ

## ఆగస్టులో షూటింగ్ ఉంటుందని ప్రకటన




ప్రపంచ వ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఉండే క్రేజ్, ఫ్యాన్ బేస్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అంచనాలకు అనుగుణంగానే తారక్ భారీ, క్రేజీ సినిమాలను లైనప్ చేస్తున్నారు. అందులో భాగంగా కె.జి.యఫ్, సలార్ వంటి బ్లాక్ బస్టర్ చిత్రాలను తెరకెక్కించిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్‌తో ఎన్టీఆర్ సినిమా చేస్తున్నారు. 'ఎన్టీఆర్ నీల్' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ మూవీ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చి చాలా కాలమైంది. ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఎన్టీఆర్ నీల్ మూవీ షూటింగ్‌ను ఆగస్ట్ 2024 నుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. తారక్ బర్త్ డే రోజున ఫ్యాన్స్‌కి సర్‌ప్రైజ్‌నిస్తూ మేకర్స్ ఇచ్చిన ఈ అప్‌డేట్ అందరికీ థ్రిల్లింగ్‌గా అనిపించింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ ఈ సినిమాకు సంబంధించిన స్క్రిప్ట్‌ను పనుల్లో ఉన్నారు. అభిమానులు, సినీ ప్రేమికులు అంచనాలను మించేలా సినిమాను రూపొందించనున్నారు. ఎన్టీఆర్‌కున్న మాస్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకుని ఆన్ స్క్రీన్‌పై ప్రెజెంట్ చేస్తూ యూనిక్ మాస్ క్రేజ్ క్రియేట్ చేసి దాన్ని మరో రేంజ్‌కు తీసుకెళ్లేలా ఎ÷-లాన్ చేస్తున్నారు డైరెక్టర్ ప్రశాంత్ నీల్. వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ సినీ ఇండస్ట్రీలో సరికొత్త బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేస్తుందని అభిమానులు, ప్రేక్షకులు భావిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ పతాకాలపై ఈ సినిమా రూపొంద నుంది. కె.జి.యఫ్ సినిమాకు ధీటుగా భారీ స్కేల్‌తో అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇచ్చేలా సినిమాను తెరకెక్కించటానికి ఎ÷-లానింగ్ జరుగుతోంది. ఆగస్ట్ నెలలో షూటింగ్ ప్రారంభం కానుంది. ఎన్టీఆర్ ప్రస్తుతం దేవర, వార్ 2 సినిమాలతో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన ప్రశాంత్ నీల్ సినిమా

# హేమ వీడియో బుకాయింపు

## కోడై కూస్తున్న కన్నడ మీడియా



బెంగళూరు సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రేవ్ పార్టీలో తెలుగు సినీ నటి హేమ ఉన్నట్లు వార్తలు రావడంతో ఆమె వెంటనే ఓ వీడియో వదిలి నేనక్కడ లేను..హైదరాబాద్‌లోనే ఉన్నానంటూ బుకాయించింది. అయితే తాజా సమాచారం ప్రకారం ఆమె బెంగళూరులోని జీఆర్ ఫామ్‌హౌస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. నిజంగానే హేమ అక్కడే ఉందని కన్నడ మీడియా కోడై కూస్తోంది. కన్నడ మీడియాకు హేమ ఫొటో లభించిందని, అదే డ్రెస్‌లో హేమ విడుదల చేసిన వీడియో ఉందని సమాచారం. సోమవారం ఉదయం ఆమె ఓ వీడియో విడుదల చేసి, తాను హైదరాబాదులోనే ఉన్నానంటూ బెంగుళూరు రేవ్ పార్టీకి తనకు సంబంధం లేదని బుకాయిస్తూ ఓ వీడియోలో పేర్కొంది. కానీ సదరు వీడియో సైతం బెంగుళూరు ఫామ్‌హౌస్‌లోనే ఓ పక్కకి వెళ్లి హేమ రికార్డ్ చేసినట్లు సమాచారం. హేమతోపాటు ఆమె స్నేహితుడు చిరంజీవిని పోలీసులు అరెస్ట్ చేశారని తెలిసింది. ఈ రేవ్‌పార్టీలో దాదాపు 100 మంది సభ్యులు ఉన్నారని, అందులో అబ్బాయిలు 70, అమ్మాయిలు 30 మంది ఉన్నారని పోలీసులు తెలిపారు. వారి రక్త నమూనాలను, హెయిర్ శాంపిల్స్ సేకరించే పనిలో ఉన్నారు పోలీసులు. నేటి సాయంత్రం లోపు అక్కడ ఏం జరిగింది, ఎవరెవరు ఉన్నారన్నది పోలీసులు వెల్లడించే అవకాశం ఉంది.

# సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో మ్యాచ్‌కు ఫిల్ సాల్ట్ దూరం



ఐపీఎల్ 2024 సీజన్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్) కీలక పోరుకు సిద్ధమైంది. అసాధారణ ప్రదర్శనతో టేబుల్ టాపర్‌గా నిలిచిన కేకేఆర్.. మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరిగే క్వాలిఫయర్-1లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లో విజయం సాధించి ఎలాంటి రిస్క్ లేకుండా ఫైనల్ చేరాలని కేకేఆర్ భావిస్తోంది. 11 మ్యాచ్‌ల్లో 9 విజయాలతో పూర్తి ఆధిపత్యం చెలాయించిన కేకేఆర్.. ప్లే ఆఫ్స్‌లోనూ అదే జోరును కొనసాగించాలనుకుంటుంది. అయితే కేకేఆర్ ఆడాల్సిన చివరి రెండు లీగ్ మ్యాచ్‌లు వర్షం కారణంగా రద్దయ్యాయి. దాంతో ఆ జట్టుకు రెండు వారాలుగా మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండా పోయింది. అంతేకాకుండా కేకేఆర్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన విధ్వంసకర ఓపెనర్ ఫిల్ సాల్ట్ కీలక మ్యాచ్‌లకు దూరమయ్యాడు. పాకిస్థాన్‌తో టీ20 సిరీస్ నేపథ్యంలో ఈ ఇంగ్లండ్ బ్యాటర్ స్వదేశం పయనమయ్యాడు. దాంతో అతని స్థానంలో కేకేఆర్ అఫ్గాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్‌తో బరిలోకి దిగే అవకాశం ఉంది. ఈ ఒక్క మార్పు మినహా తుది జట్టులో ఎలాంటి మార్పులు చేసే అవకాశం లేదు. పిచ్‌కు అనుకూలించే అహ్మదాబాద్ వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుండటం కేకేఆర్‌కు కలిసొచ్చే అంశం. అంతేకాకుండా మెంటార్‌గా గౌతమ్ గంభీర్ ఉండటం ఆ జట్టుకు వెయ్యి ఏనుగుల బలం. పరిస్థితులకు తగ్గట్లు వ్యూహాలు రచించడంతో గంభీర్ దిట్ట. అతని మార్గదర్శకత్వంలోనే కేకేఆర్ వరుస విజయాలతో టేబుల్ టాపర్‌గా నిలిచింది. లీగ్ దశలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ కేకేఆర్ విజయం సాధించింది. ఫిల్ సాల్ట్ దూరమైనా కేకేఆర్ బ్యాటింగ్ లైనప్ భీకరంగా ఉంది. సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, నితీష్ రాణా, ఆండ్రీ రస్సెల్ సూపర్ ఫామ్‌లో ఉన్నారు. రింకూ సింగ్ కూడా తన బ్యాటింగ్‌కు పని చెప్పితే కేకేఆర్‌కు తిరుగుండదు. హర్షిత్ రాణా, మిచెల్ స్టార్క్, ఆండ్రీ రస్సెల్‌తో పేస్ విభాగం కూడా పటిష్టంగా ఉంది. స్పిన్నర్లు సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తీలకు తిరుగు లేదు. తుది జట్టులోని ఆటగాళ్లంతా సమష్టిగా రాణిస్తే కేకేఆర్ సునాయస విజయాన్ని అందుకోనుంది. వైభవ్ అరోరాను ఇంపాక్ట్ ప్లేయర్‌గా ఆడించే ఛాన్స్ ఉంది. హెడ్ టు హెడ్ రికార్డ్స్‌లోనూ సన్‌రైజర్స్‌పై కేకేఆర్‌దే పై చేయి కావడం గమనార్హం. ఇరు జట్లు ఇప్పటి వరకు 29 మ్యాచ్‌లు ఆడగా.. కేకేఆర్ 17, సన్‌రైజర్స్ 9 మ్యాచ్‌ల్లో గెలుపొందాయి. ఓ మ్యాచ్ ఫలితం తేలలేదు.

కేకేఆర్ తుది జట్టు(అంచనా)

రెహ్మానుల్లా గుర్జాజ్(కీపర్), సునీల్ నరైన్, వెంకటేశ్ అయ్యర్, శ్రేయస్ అయ్యర్, నితీష్ రాణా, రింకూ సింగ్, ఆండ్రీ రస్సెల్, రమణ్‌దీప్ సింగ్, మిచెల్ స్టార్క్, హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తీ

ఇంపాక్ట్ ప్లేయర్: వైభవ్ అరోరా

# హైదరాబాద్‌ను భయపెడుతున్న కేకేఆర్ ప్లే ఆఫ్స్ రికార్డ్!

ఐపీఎల్ 2024 సీజన్ తుది దశకు చేరింది. 70 లీగ్ మ్యాచ్ అనంతరం పాయింట్స్ టేబుల్‌లో టాప్-4లో నిలిచిన కోల్‌కతా నైట్‌రైడర్స్(కేకేఆర్), సన్‌రైజర్స్ హైదరాబాద్,రాజస్తాన్ రాయల్స్ ,రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. టోర్నీ రూల్స్ ప్రకారం టాప్-2లో నిలిచిన కేకేఆర్, ఎస్‌ఆర్‌హెచ్ మంగళవారం అహ్మదాబాద్ వేదికగా జరగనున్న తొలి క్వాలిఫయర్ మ్యాచ్‌లో అమీతుమీ తేల్చుకోనున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు ముందు కేకేఆర్ ప్లే ఆఫ్స్ రికార్డ్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులను కలవరపెడుతోంది. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో కేకేఆర్ 13 సార్లు ప్లే ఆఫ్స్ చేరింది. ఇందులో రెండు సార్లు టైటిల్ గెలిచిన ఆ జట్టు.. ఐదు సార్లు ఓటమిపాలై టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఓవరాల్‌గా 8 సార్లు ప్లే ఆఫ్స్‌లో కేకేఆర్ గెలిచింది. ఐపీఎల్ 2011: గౌతమ్ గంభీర్ సారథ్యంలో కేకేఆర్ తొలిసారి 2011లో ప్లే ఆఫ్స్ చేరింది. ఆ సీజన్‌లో ముంబై ఇండియన్స్‌తో జరిగిన ఎలిమినేటర్‌లో 4 వికెట్ల తేడాతో ఓడి ఇంటిదారి పట్టింది. ఐపీఎల్ 2012: ఆ మరుసటి ఏడాది మరోసారి గంభీర్ సారథ్యంలోనే ప్లే ఆఫ్స్ చేరిన కేకేఆర్.. క్వాలిఫయర్-1లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను 18 పరుగులతో ఓడించి ఫైనల్ చేరింది. ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌ను 5 వికెట్ల తేడాతో ఓడించి తొలి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఐపీఎల్ 2014: గంభీర్ సారథ్యంలోనే 2014లో ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించిన కేకేఆర్.. ఫస్ట్ క్వాలిఫయర్‌లో పంజాబ్ కింగ్స్‌ను 28 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్ చేరింది. మళ్లీ ఫైనల్లో పంజాబ్‌ను 3 వికెట్ల తేడాతో ఓడించి రెండో సారి టైటిల్ అందుకుంది. ఐపీఎల్ 2016: రెండేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ 2016లో ప్లే ఆఫ్స్ చేరిన కేకేఆర్.. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 22 పరుగుల తేడాతో ఓడి ఇంటిదారి పట్టింది. ఐపీఎల్ 2017: ఆ మరుసటి ఏడాది మళ్లీ ప్లే ఆఫ్స్ చేరిన కేకేఆర్.. ఈసారి ఎలిమినేటర్‌లో సన్‌రైజర్స్‌ను 7 వికెట్లతో ఓడించి ప్రతీకారం తీర్చుకుంది. క్వాలిఫయర్-2లో ముంబై ఇండియన్స్ చేతిలో 6 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఐపీఎల్ 2018: వరుసగా మూడో ఏడాది ప్లే ఆఫ్స్ చేరిన కేకేఆర్.. ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను 25 పరుగుల తేడాతో ఓడించింది. కానీ రెండో క్వాలిఫయర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో 14 పరుగుల తేడాతో ఓటమిపాలై ఇంటిదారి పట్టింది. ఐపీఎల్ 2021: ఆ తర్వాత రెండేళ్ల పాటు తీవ్రంగా నిరాశ పరిచిన కేకేఆర్..

# ధోనీని అవమానించిన ఆర్‌సీబీ ఆటగాళ్లు!



ఐపీఎల్ 2024 సీజన్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించలేకపోయింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో జరిగిన తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో చెన్నై 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో ధోనీ చివరి వరకు పోరాడినా ఫలితం లేకపోయింది.అయితే ఈ మ్యాచ్ అనంతరం ఆర్‌సీబీ ఆటగాళ్లకు ధోనీ షేక్ హ్యాండ్ ఇవ్వకుండా వెనుదిరగడం చర్చనీయాంశమైంది. ఆర్‌సీబీ ఆటగాళ్లు గెలుపు సంబరాల్లో మునిగి తేలగా.. కాసేపు ఎదురుచూసిన ధోనీ, ఆ తర్వాత మైదానాన్ని వీడాడు. తనకు ఎదురుపడిన ఆర్‌సీబీ కోచింగ్ స్టాఫ్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చిన ధోనీ.. వెనక్కి చూడకుండా డ్రెస్సింగ్ రూమ్‌లోకి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై సోషల్ మీడియా వేదికగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. జట్టు గెలవలేదనే కోపంతోనే క్రీడాస్ఫూర్తి మరిచి ధోనీ అలా ప్రవర్తించాడని కొందరంటే.. ఆఖరి వరకు క్రీజులో ఉండి జట్టును గెలిపించలేదని బాధతోనే.. దు:ఖాన్ని ఆపుకోలేక వెళ్లి పోయాడని మరికొందరు కామెంట్ చేశారు. ఇంకొందరు ఆర్‌సీబీ ఆటగాళ్ల అతి చూడలేకనే మైదానం వీడాడని అభిప్రాయపడుతున్నారు. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ మైకేల్ వాన్ మాత్రం ధోనీని ఆర్‌సీబీ అవమానించిందన్నాడు. ధోనీ షేక్ హ్యాండ్ ఇచ్చేందుకు సిద్ధమైనా.. అతన్ని పట్టించుకోకుండా ఆర్‌సీబీ ఆటగాళ్లు సంబరాల్లో మునిగిపోయారని తెలిపాడు. కెరీర్‌లో చివరి మ్యాచ్ ఆడిన ధోనీ పట్ల ఆర్‌సీబీ ఆటగాళ్లు అలా వ్యవహరించాల్సింది కాదన్నాడు. అయితే ధోనీ రిటైర్మెంట్‌పై క్లారిటీ లేకపోవడంతోనే ఈ తప్పిదం జరిగిందని చెప్పాడు. ధోనీ వీడ్కోలు విషయం ముందే తెలుసుంటే ఆర్‌సీబీ ఆటగాళ్లు హుందాగా వ్యవహరించేవారేమోనని అభిప్రాయపడ్డాడు. కానీ ధోనీకి ఇదే చివరి మ్యాచ్ అని తెలిస్తే ఆర్‌సీబీ ఆటగాళ్లు కచ్చితంగా బాధపడుతారని చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్ అనంతరం ఓ స్పోర్ట్స్ వెబ్‌సైట్ షోలో మాట్లాడుతూ మైకేల్ వాన్ ఈ వ్యాఖ్యలు చేశాడు.'ఆర్‌సీబీకి అతిపెద్ద ఫ్యాన్ బేస్ ఉంది. ప్లే ఆఫ్స్ చేరితేనే ఆ జట్టు అభిమానులు రోడ్లపైకి వచ్చి సంబరాలు చేసుకోవడం నేను చూశాను. వాళ్లు ఇప్పటి వరకు ఐపీఎల్ టైటిల్ గెలవలేదు. అందుకే అలా రియాక్ట్ అవుతున్నారు.అయితే ఆర్‌సీబీ ఆటగాళ్లు ధోనీకి షేక్ హ్యాండ్ ఇవ్వకుండా అతన్ని అవమానించారు. సంబరాలు తర్వాత అయినా చేసుకోవచ్చు. కానీ ధోనీలాంటి దిగ్గజానికి షేక్ హ్యాండ్ ఇవ్వాల్సింది. ధోనీకి ఇదే చివరి మ్యాచ్ అయితే మాత్రం ఆర్‌సీబీ ఆటగాళ్లు తప్పకుండా పశ్చాత్తాపానికి గురవుతారు. ధోనీకి షేక్ హ్యాండ్ ఇవ్వాల్సిందని బాధపడుతారు.'అని మైకేల్ వాన్ చెప్పుకొచ్చాడు.

# కోల్‌కతా, హైదరాబాద్ మ్యాచ్‌కు వర్షం ముప్పు



మొదటి క్వాలిఫైయర్ మ్యాచ్ కోల్‌కతా నైట్ రైడర్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య మే 21న జరుగుతుంది. ఈ మ్యాచ్‌లో ఏ జట్టు గెలిచినా ఫైనల్స్‌కు చేరుకోవడంతోపాటు ఓడిన జట్టుకు మరో అవకాశం దక్కుతుంది. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఇలాంటి పరిస్థితుల్లో అహ్మదాబాద్‌లో జరిగే మ్యాచ్‌కు వర్షం మరోసారి అంతరాయం కలిగిస్తుందా అన్నది అభిమానుల మదిలో మెదులుతోంది. గతంలో ఓ మ్యాచ్‌లోనూ ఇలాగే జరిగింది. గుజరాత్ టైటాన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మే 13న అహ్మదాబాద్‌లో మ్యాచ్ జరగాల్సి ఉండగా.. ఆ మ్యాచ్‌లో భారీ వర్షం కురిసింది. అహ్మదాబాద్‌లో భారీ వర్షం కురవడంతో టాస్ కూడా వేయలేక మ్యాచ్‌ను రద్దు చేయాల్సి వచ్చింది. ఇప్పుడు మరోసారి %ఖఖ=% జట్టు తన క్వాలిఫయర్ మ్యాచ్ ఆడేందుకు అదే మైదానంలోకి అడుగుపెట్టనుంది. ఇలాంటి పరిస్థితుల్లో మరోసారి వర్షం కురిసి మ్యాచ్ మజాను చెడగొడుతుందన్న భయం అభిమానుల్లో నెలకొంది. వాతావరణ శాఖ మేరకు, మే 21 న అహ్మదాబాద్‌లో వర్షం కురిసే సూచన లేదు. వాతావరణం స్పష్టంగా ఉండే అవకాశం ఉంది. రోజంతా ఎండగా ఉండవచ్చు. అయితే, వేడి చాలా ఎక్కువగా ఉంటుంది. పగటి ఉష్ణోగ్రత 44 డిగ్రీల వరకు కూడా పెరుగుతుంది. అభిమానులకు మంచి విషయం ఏమిటంటే, వారు మొత్తం మ్యాచ్‌ను చూడగలుగుతారు. వర్షం కారణంగా ఎటువంటి ఆటంకం ఉండదు. వర్షం కురిసినా అభిమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్లేఆఫ్ మ్యాచ్‌లలో రిజర్వ్ డే ఉంది. నిర్ణీత రోజున మ్యాచ్‌ను ముగించడానికి 120 నిమిషాల అదనపు సమయం అందుబాటులో ఉంది. ఒకవేళ వర్షం కారణంగా మ్యాచ్ సాధ్యం కాకపోతే రిజర్వ్ డే రోజున ఆడతారు. ఐపీఎల్ లీగ్ దశలో కోల్‌కతా నైట్ రైడర్స్ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచింది. %ఖఖ=% 14 మ్యాచ్‌లలో 9 గెలిచింది. రెండు మ్యాచ్‌లు ఫలితం ఇవ్వలేదు. దీంతో కేకేఆర్ 20 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. అదే సమయంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు 17 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది.

## కొత్త ప్రాంగణంలోకి విద్యానగర్ యూబిఐ

### ప్రారంభించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్

**హైదరాబాద్,మే 20:** హైదరాబాద్ శంకర్ మఠ్ వద్ద ఉన్న యూనియన్ బ్యాంక్ ఆఫష్ ఇండియా బ్రాంచ్‌ను కొత్త ప్రాంగణంలోకి మార్చారు. ఓయూ రోడ్డులో ఉన్న పెట్రోల్ బంక్ పక్కన ఉన్న కొత్త ప్రాంగణంలోకి మార్చగా, దీనిని ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ సోమవారం ప్రారంభించారు. ఆధునీకరించిన బ్రాంచ్‌లో లాకర్ రూమ్, ఎటిఎంలను కూడా యాన ప్రారంభించారు. ఈ సందర్భంగా సజ్జన్నార్ మాట్లాడుతూ బ్యంక్‌లు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నాయని అన్నారు. ఈ బ్యాంక్ గత కొన్నేళ్లుగా ప్రజలకు అందుబాటులో ఉండడం హర్షణీయమన్నారు. ఖాతాదారుల సేవలో యూబిఐ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్నీతా సింగ్, బ్యాంక్ చీఫ్ జనరల్ మేనేజర్ కరె భాస్కర్ రావు,రీజినల్ హెడ్ బి, భాస్కర్, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

## కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా

**హైదరాబాద్,మే20:** కిర్గిజ్‌స్థాన్ ఘటనలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరా తీశారు. సీఎం ఆదేశాల మేరకు అధికారులు బిష్కెక్‌లోని భారత రాయబారితో మాట్లాడారు. అక్కడ జరిగిన ఘటనల్లో భారతీయ విద్యార్థులు ఎవరూ గాయపడలేదని.. అంతా క్షేమంగానే ఉన్నారని రాయబారి తెలిపారు. సోషల్ మీడియా పోస్టుల్లో నిజం లేదని స్పష్టంచేశారు. కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో గత రెండు మూడు రోజులుగా భారత్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ విద్యార్థులు ఉంటున్న హాస్టళ్లపై దాడులు జరుగుతున్న ఘటనలు కలవరపెడుతున్నాయి. ఈ గొడవలకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వైద్య విద్యనభ్యసించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచి కిర్గిజ్‌స్థాన్ వెళ్లిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్న వేళ.. సీఎం రేవంత్ స్పందించారు.

## విజ్ఞాన సముపార్జనే విద్య ముఖ్య ఉద్దేశ్యం

### నరసరావుపేటలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభించిన జస్టిస్ రమణ

**పల్నాడు,మే20:** ఎడ్యుకేషన్ అంటే మార్కులు ర్యాంకులే కాదని.. విజ్ఞాన సముపార్జనే ఎడ్యుకేషన్ ముఖ్య ఉద్దేశమని సుప్రీంకోర్టు మాజీ ఛీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. సోమవారం నరసరావుపేటలో ఏర్పాటు చేసిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ఎన్వీ రమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నరసరావుపేట లాంటి ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. గ్రామీణ విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో విద్యను అందించాలని ఈ పాఠశాల ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. భావితరాల భవిష్యత్తు అనేది విద్య మీదనే ఆధారపడి ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, అత్యుత్తమ ఉద్యోగాలు సంపాదించి, ఉన్నత స్థాయికి ఎదిగిన మూలాలు మరిచిపోకూడదన్నారు. మనదైన సంస్కృతి, భాష, సంప్రదాయాలను గుర్తించుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సింది విద్యాసంస్థలే అని చెప్పుకొచ్చారు. దేశ విదేశాల్లో అత్యున్నత స్థాయిలో స్థిరపడిన స్వదేశం స్వగ్రామం మీద మమకారం మరువరాదన్నారు. ప్రపంచంలోనే భారత్ బలమైన శక్తిగా ఎదుగుతోందని... అందులో యువత, విద్యార్థులే కీలకపాత్ర పోషించనున్నారని మాజీ చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు జడ్జి నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, పాల్గొన్న సీనియర్ హైకోర్టు న్యాయవాది పోసాని వెంకటేశ్వర్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## తిరుమలలో మరోసారి చిరుతల కలకలం

**తిరుమల,మే20:** తిరుమలలో మరోసారి చిరుతలు కలకలం రేపుతున్నాయి. అలిపిరి నడకదారిలో ఆఖరి మెట్ల వద్ద రెండు చిరుతలు సంచరిస్తున్నాయి. వాటిని చూసిన భక్తులు భయంతో కేకలు పెట్టారు. దీంతో చిరుతలు అడవిలోకి పారిపోయాయి. సమాచారం అందుకున్న తితిదే విజిలెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. చిరుత జాడలను గుర్తించేందుకు అటవీశాఖ సిబ్బంది రంగంలోకి దిగారు. మరోవైపు, అప్రమత్తమైన భద్రతా సిబ్బంది భక్తుల్ని ఒంటరిగా కాకుండా గుంపులు గుంపులుగా పంపుతున్నారు.

## ఎసిబి వలలో మహిళా తహసిల్దార్

### లంచం తీసుకుంటుండగా మాధవి పట్టివేత

**హన్మకొండ,మే 20:** అవినీతి నిరోధక శాఖకు మరో రెండు అవినీతి తిమింగలాలు చిక్కాయి. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల తహసీల్దార్ మాధవి ఏసీబీకి చిక్కారు. ధరణి ఆపరేటర్ ద్వారా ఓ రైతు నుంచి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండడ్ గా పట్టుకున్నారు అధికారులు. కన్నూరు గ్రామానికి చెందిన గోపాల్ ఈ నెల 9న మీసేవాలో విరాసత్ కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. గోపాల్ నుంచి 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేశారు ఎమ్మార్వో మాధవి. ఎమ్మార్వోతో పాటు ధరణి ఆపరేటర్ రాకేశ్ రూ.5 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధిత రైతు ఏసీబీని ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం రంగంలోకి దిగిన అధికారులు.. ఎమ్మార్వో మాధవి రూ. 5వేలు, ధరణి ఆపరేటర్ వెయ్యి రూపాయలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్నారు. ఇద్దరిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఎమ్మార్వోపై అవినీతి ఆరోపణలు ఉన్నట్లు తెలిపారు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు గ్రామ పంచాయతీ సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్. రూ.35 వేలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. నానాజీపూర్ గ్రామ పంచాయితీ ఆఫీస్ లో సోదాలు కొనసాగుతున్నాయి. మరోవైపు సెక్రటరీ రాధిక, బిల్ కలెక్టర్ బాలరాజ్ నివాసాల్లోనూ సోదాలు చేస్తున్నారు ఏసీబీ అధికారులు.

# ఘనంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ వేడుకలు







**జగిత్యాల మే 20( ప్రజా మంటలు)**
జగిత్యాల పట్టణంలోని బ్రాహ్మణ వీధి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం సాయంత్రం అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి సామూహిక నవగ్రహ ఆరాధన, హోమము, ధ్వజారోహణము నిర్వహించారు. సాయంత్రం 8 గంటలకు స్వామివారి కళ్యాణం నిర్వహించారు ప్రత్యేక వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులను ఉంచి కళ్యాణం కొనసాగించారు. ఈ సందర్భంగా విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణతో పాటు ఆశీర్వచనము కళ్యాణ అక్షితలు అందజేశారు.

కళ్యాణ అనంతరం నంబి వేణుగోపాల ఆచార్య బ్రహ్మోత్సవ వేడుకల ప్రాశస్త్యాన్ని తెలియజేశారు.

## ఇళ్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు

**- తొలిదశలో అత్యంత పేదలకు అవకాశం - అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు**
**- అన్యాయంగా కార్డు ఉన్నవారు సరెండర్ చేయాలి - ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**




**ఖమ్మం,మే 20:** తెలంగాణాలో మార్పు కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నామని, ఇళ్ళు లేని ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. గ్రామంలో ఉన్న పాఠశాల, రోడ్లు, కమ్యూనిటీ హల్ నిర్మాణం త్వరలోనే పూర్తి చేపిస్తామన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు ఇస్తామన్నారు. అయితే అక్రమంగా కార్డులు ఉన్నవారు, అర్హత లేకున్నా పొందిన వారు స్వచ్ఛందంగా కార్డులు వాపస్ చేయాలన్నారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని, ఎన్నికల కోడ్ అయిపోగానే నియోజకవర్గంలో అభివృద్ధి పనులు మొదలవుతాయన్నారు. ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి, పోలేపల్లి లో నిర్వహించిన ప్రజా సమస్యలపై ప్రజల వద్దకే శ్రీనన్న కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజలనుంచి మంత్రి సమస్యలు అడిగి తెలుసుకుంటున్నారు. గ్రామాల్లో సమస్యలపై మంత్రి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రాలు అందజేసిన ప్రజలు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని ప్రజలకు మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. మీ అందరి దీవెనలతో ఎమ్మెల్యేగా గెలిచానని, అడిగిన సమస్యలే కాకుండా అడగని సమస్యలు కూడా పరిష్కరిస్తాని చెప్పారు. ప్రజలు అడిగిన కోరికలు తీర్చే బాధ్యత తనదన్నారు. భవిష్యత్‌లో ఏ సమస్య వచ్చినా ఇందిరమ్మ కమిటీ ద్వారా తనకు తెలియచేయాలని, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని మీ పెద్ద కొడుకుగా పనిచేస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో కష్టపడి నా గెలుపు కోసం శ్రమించి పనిచేసి అద్భుతమైన మెజారిటీతో గెలిపించారు. మీ ఇంటి పెద్దకొడుకుగా మీ అందరి కోసం పనిచేస్తా' అని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెంలో నిర్వహించిన ప్రజల వద్దకె శ్రీనన్న కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాం రెడ్డి గెలుపు కోసం కూడా అందరూ కృషి చేశారన్నారు. ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం లేకుండానే ఈ ఐదు సంవత్సరాలు ప్రజలకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పేదలకు ఒక్క ఇళ్ళు కూడా ఇవ్వలేదని విమర్శించారు. పాలేరు నియోజకవర్గం తన సొంత ఇల్లు అని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాల్లో పాలేరు నియోజకవర్గంలో ఉన్న అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.పార్టీలకు అతీతంగా పేద వాళ్లలో అతి పెదవాళ్ళకి ఇళ్ళు ఇవ్వాలన్నది ఈ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పాలేరులో ఏ ఒక్కరూ మంచినీటికి ఇబ్బంది పడకుండా చర్యలు చేపడతామన్నారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి సీసీ రోడ్లు నిర్మాణం చేస్తామని చెప్పారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. నిజమైన పేదవారికి సేవ చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని మరోసారి స్పష్టం చేశారు. వైద్యం, విద్యకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. పాలేరు ప్రజల నమ్మకాన్ని, విశ్వాసాన్ని పోగొట్టుకోనన్నారు. ఎన్నికలు ఉన్నా.. లేకపోయినా నిత్యం పాలేరు ప్రజల మధ్యే ఉంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్ వంద రోజుల హామీల అమలు

### అంతా జూటా అని తేలిందన్న హరీష్ రావు

**నల్లగొండ,మే 20:** బడి పంతుళ్లపై లాఠీలు.. బడుగు జీవులకు జూటా హామీలు.. ఇదీ రేవంత్ పాలన అంటూ మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. దేవరకొండలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ వంద రోజుల హామీ అమలు కాలేదు.. విద్యార్థి భరోసా కార్డు రాలేదు.. స్కూటీ, నిరుద్యోగ భృతి ఇవ్వలేదు.. నిరుద్యోగ భృతి అమలు పట్ల డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేతులెత్తేశారు అని హరీశ్‌రావు తెలిపారు. ఎన్నికల ముందు ప్రియాంక, రాహుల్, రేవంత్ ఇచ్చిన ఏ హామీ కూడా అమలు కాలేదన్నారు. ఉద్యోగులకు మూడు డీఏలు అన్నారు.. ఒక్క డీఏ కూడా రిలీజ్ చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులను మోసం చేసింది. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ బెనిఫిట్ ఇవ్వలేదు. మెరుగైన పీఆర్‌సీని ఉద్యోగులకు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. విద్యావంతులు, నిరుద్యోగుల్లారా.. ఆలోచన చేసి ఓటు వేయాలి.. మీ ఓటుతో గుణపాఠం చెప్పండి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతు రాకేష్ రెడ్డిని గెలించాలి అని హరీశ్‌రావు కోరారు.కాంగ్రెస్‌కు ఓటేయడమంటే కాంగ్రెస్ మోసాన్ని బలపరిచినట్లవుతుంది. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నాయి. యాజమాన్యాలు, విద్యావంతులు ఆలోచన చేసి ఓటు వేయాలి. జర్నలిస్టులకు వంద కోట్లు ఇస్తామని, వంద పైసలు కూడా ఇవ్వలేదు. వంద పైసలు ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి. కాంగ్రెస్ ప్రభుత్వ మాటలు కోటలు దాటుతున్నాయి.. చేతలు మాత్రం గడప దాటడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగాలంటే? రాకేష్ రెడ్డిని గెలిపించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ తండ్రి కానిలాల్ నాయక్ ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో సోమవారం దేవరకొండకు హరీశ్‌రావుకు చేరుకుని రవీంద్ర కుమార్ తండ్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.




## బాధితుల గొంతు వినిపిస్తే కేసులా

### మాజీమంత్రి దేవినేని ఉమ విమర్శలు

**అమరావతి,మే 20:** బాధితుల గొంతు వినిపించిన మీడియా స్వేచ్ఛపై కంచర్లపాలెం పోలీసులు దాడి చేశారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. స్వామి భక్తి కోసం అక్రమ కేసులు పెడుతున్న కంచర్లపాలెం పోలీసుల తీరును దేశం మొత్తం చూస్తోందన్నారు. తప్పుడు కేసులు పెట్టిన కంచర్లపాలెం పోలీసులు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తాడేపల్లి ఆదేశాల మేరకు సీఎస్ నేతృత్వంలోనే ఈ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. మహిళలపై జరిగిన దాడిని లైవ్‌లో చూపించారని, సీఎం, సజ్జల డైరెక్షన్‌లోనే మీడియాపై అక్రమ కేసులు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కవితకు జ్యుడిషియల్ రిమాండ్ పొడిగింపు

### జూన్ 3 వరకు పొడిగించిన ప్రత్యేక కోర్టు

**న్యూఢిల్లీ,మే 20:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని జూన్ 3 వరకు కోర్టు పొడిగించింది. సోమవారంతో కస్టడీ ముగిసింది. దీంతో ఈడీ, సీబీఐ రెండు కేసుల్లోనూ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరిగింది. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటలకు జ్యుడీషియల్ కస్టడీ పొడిగించే విషయంపై రౌస్ అవెన్యూ కోర్టు విచారించింది. అయితే కవితను కోర్టులో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈడీ, సీబీఐ అధికారులు హాజరుపరిచారు. సీబీఐ కేసులో కవితకు జ్యుడీషియల్ రిమాండ్ జూన్3 వరకు కోర్టు పొడిగించింది. లిక్కర్ కేసులో కవితపై ఈడీ దాఖలు చేసిన తాజా ఛార్జ్ షీట్‌పై విచారణ కొనసాగుతోంది. తాజా ఛార్జ్ షీట్‌ను పరిగణనలోకి తీసుకునే అంశంపై కోర్టు విచారణ జరుపుతుంది. తాజా ఛార్జ్ షీట్‌లో కొన్ని అంశాలపై సీబీఐ అధికారులను జడ్జి కావేరి బవేజా వివరణ అడిగారు. 15 నిమిషాలు కేసు విచారణను కోర్టు వాయిదా వేసింది. కాగా.. మార్చి 26 నుంచి జ్యుడీషియల్ కస్టడీలో కవిత ఉన్న విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం పాలసీ అక్రమాలపై సీబీఐ, ఈడీ నమోదు చేసిన రెండు కేసుల్లోనూ నేటితో రిమాండ్ ముగుస్తోండటంతో కవితను ఈరోజు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరు పరిచారు. కవిత బెయిల్ కోసం ఆమె తరుపు న్యాయవాదులు చాలా ప్రయత్నించారు. ఇప్పటికే కోర్టు పలుమార్లు ఆమెకు బెయిల్ రిజెక్ట్ చేసిన విషయం తెలిసిందే.

## ఎపిలో జగన్‌కు ఓటమి తప్పదు

### దేశంలో మరోమారు మోడీదే అధికారం

### ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అంచనా

**న్యూఢిల్లీ,మే 20** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్ఆర్ సీపీ అధికారంలో కొనసాగబోదని ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి వ్యాఖ్యలు చేశారు. ఏపీలోని అధికార పార్టీకి ఘోరమైన పరాజయం ఎదురు అవుతుందని తేల్చి చెప్పారు. తాము కచ్చితంగా గెలుస్తామని.. సీఎం జగన్ మోహన్ రెడ్డి చెప్పినా ఫలితం ఉండబోదని అన్నారు. ఆయన నమ్మకం వ్యక్తం చేసినట్లుగానే రాహుల్ గాంధీ, తేజస్వి యాదవ్ లాంటివారు కూడా చెబుతున్నారని.. వారి పార్టీలు ఎన్నికల్లో గెలవబోవని చెప్పారు. ప్రముఖ జర్నలిస్టు బర్కాదత్‌కు ఢిల్లీలో ఆదివారం ప్రశాంత్ కిషోర్ ఒక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రశాంత్ కిషోర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల ఫలితాల్లో నా అంచనాలు తప్పయితే నా ముఖంపై పేడ పడుతుంది. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో నాతో సవాలు చేసిన అమిత్ షా ముఖంపై పేడ పడింది. అలాగే జూన్ 4న ఎన్నికల ఫలితాలు విడుదల అవుతాయి. నేను చెప్పింది నిజమైతే జగన్ మోహన్ రెడ్డి ముఖంపై పేడ పడుతుంది.. లేదంటే నాపై పడుతుందని ప్రశాంత్ కిషోర్ అన్నారు.ఎన్నికల ముందే ఓటమిని ఏ రాజకీయ నాయకుడు కూడా అంగీకరించరని పీకే తెలిపారు. తాను పదేళ్లకు పైగానే ఎన్నికల క్షేత్రంలో పని చేస్తున్నానని చెప్పారు. ఓట్ల లెక్కింపు రోజు నాలుగైదు రౌండ్లు పూర్తయిన తర్వాత వరకు కూడా రాజకీయ నాయకులు ఓటమిని అంగీకరించబోరని చెప్పారు. రాబోయే రౌండ్లలో తమకే మెజారిటీ వస్తుందనే నమ్మకాన్ని వారు వ్యక్తం చేస్తుంటారని చెప్పారు. అటు చంద్రబాబు కూడా ఈ ఎన్నికల్లో గెలుస్తామని చెబుతున్నారని.. అయితే, జగన్ మాత్రం గతంలో కంటే ఎక్కువ సీట్లు గెలుస్తామని చెప్పుకుంటున్నారని ప్రశాంత్ కిషోర్ అన్నారు. మరోవైపు, దేశవ్యాప్త ఎన్నికల పరిణామాలపై ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీకి గతంలో కంటే సీట్లు తగ్గవని అభిప్రాయపడ్డారు. దేశంలో బీజేపీ, మోదీలపై అసంతృప్తి ఉందని.. అంతేకానీ, ఆగ్రహం లేదని ప్రశాంత్ కిషోర్ చెప్పారు. కాబట్టి, బీజేపీకి 2019లో ఉన్న సీట్లకు సమానంగా కానీ, లేదంటే అంతకంటే ఎక్కువ సీట్లు వస్తాయని ప్రశాంత్ కిషోర్ చెప్పారు.

## టిడిపి ముసుగులో దుష్ప్రచారం

### వైసిపి కార్యకర్తల ఆగడాలపై సిఐడికి ఫిర్యాదు

**అమరావతి,మే 20:** సీఐడీ డీజీని తెలుగుదేశం పార్టీ నేతల బృందం సోమవారం కలిసింది. వైఎస్సార్సీపీ కార్యకర్తలు టీడీపీ ముసుగులో దుష్ప్రచారం చేస్తున్నారని ఆధారాలతో సీఐడీ అధికారులకు ఫిర్యాదు చేశారు. కడప జిల్లాకు చెందిన రామాల మన్విత్ రెడ్డి అనే వ్యక్తి గత కొంతకాలంగా కొన్ని రోజులుగా తమ పార్టీ ముసుగు వేసుకొని తమపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వర్ల రామయ్య అన్నారు. వైసీపీ నాయకుడు మన్విత్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకుని మాట్లాడుతున్నారని.. ఆయన ఉన్నది వైసీపీ పార్టీలో... కానీ వేషం వేసింది మాత్రం తెలుగుదేశం పార్టీదని ఎద్దేవా చేశారు.జగన్ మోహన్ రెడ్డి మీ పార్టీలో ఇలాంటి వ్యక్తులు ఉన్నారా అని ప్రశ్నించారు.

EDITED, PRINTED AND PUBLISHED BY CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL01938. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com